


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 07-06-2023 సంపుటి : 04 సంచిక : 245 పేజీలు : 8 వెల : రూ 3-00

## చిన్న సమస్యను పెద్ద విపత్తుగా చూపిస్తున్నారు

### పోలవరం సమీక్షలో సీఎం జగన్ మోహన్ రెడ్డి



పోలవరం పోలవరం ప్రాజెక్టుపై సీఎం జగన్ మోహన్ రెడ్డి మంగళవారం అధికారులతో సమీక్ష జరిపారు. గైడ్వాల్పై సమీక్షా సమావేవంలో ప్రస్తావన వచ్చింది. గైడ్వాల్లో చిన్న సమస్యను విపత్తు మాదిరిగా చూపిస్తున్నారు. గైడ్వాల్ డిజైన్లన్నీ కేంద్ర జలసంఘం – సీడబ్ల్యూసీ ఖరారుచేసిందని, వారి ఆమోదంతోనే పనులు చేశామని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం వచ్చిన సమస్యను కూడా వారికి నివేదించామని, దీన్ని సరిదిద్దడం పెద్ద సమస్యకాదని, సీడబ్ల్యూసీ పరిశీలన కాగానే వారి సూచనల మేరకు వెంటనే మరమ్మతులు చేస్తామని తెలిపారు. సీఎం మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణాల్లో సహజంగానే చిన్న చిన్న సమస్యలు వస్తాయి. వాటిని గమనించుకుంటూ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకుంటూ ముందుకు సాగుతారు. పోలవరం ప్రాజెక్టులో ఇలాంటి ఒక చిన్న సమస్యను విపత్తుగా చూపించే దౌర్భాగ్యమైన మీడియా మన రాష్ట్రంలో ఉంది. గత ప్రభుత్వం హయాంలో ఎగువ కాఫర్ డ్యాంలో ఖాళీలు వదిలేశారు. ఈ ఖాళీలగుండా వరదనీరు అతి వేగంతో ప్రవహించడం వల్ల ప్రాజెక్టు నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈఎస్ఆర్ఎఫ్ డ్యాం నిర్మాణానికి కీలకమైన డయాఫ్రంవాల్ దారుణంగా దెబ్బతిందని అన్నారు. దీనివల్ల ప్రాజెక్టు ఆలస్యంకావడమే కాదు, రూ. 2వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చింది. ఇది మాత్రం ఎల్లోమీడియాకు కనిపించలేదు. ఎందుకంటే.. రామోజీరావు బంధువులకే నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగించేశారు. ప్రాజెక్టు స్ట్రక్చర్తో ఏమాత్రం సంబంధం లేనిది గైడ్వాల్. ఇంత చిన్న సమస్యను పెద్ద విపత్తులాగ చూపించే ప్రయత్నంచేస్తున్నారు. అయినా దీన్నికూడా పాజిటివ్గా తీసుకుని తీసుకోవాల్సిన చర్యలన్నీ తీసుకోవాలని అన్నారు.

## ఎయిరిండియా విమానం రష్యాలో ఎమర్జెన్సీ ల్యాండ్



ఢిల్లీ: ఎయిరిండియాకు చెందిన విమానం రష్యాలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. భారత కాలమానం ప్రకారం ఢిల్లీ నుంచి శాన్ ఫ్రాన్సిస్కో వెళ్లాల్సిన ఆ విమానం ఇంజిన్లో సాంకేతిక లోపం తలెత్తింది.దీంతో రష్యాలో ఎమర్జెన్సీ ల్యాండ్ అయినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో విమానంలో 216 మంది ప్రయాణికులు, 16 మంది ఎయిర్ఇండియా సిబ్బంది ఉన్నారు. ఇంజిన్లో సాంకేతిక లోపంతో ఢిల్లీ నుంచి శాన్ఫ్రాన్సిస్కోకు వెళ్లాల్సిన విమానాన్ని దారి మళ్లించామని, రష్యా మగడాన్ ఎయిర్పోర్ట్లో అది సురక్షితంగానే ల్యాండ్ అయినట్లు ఎయిరిండియా ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ప్రయాణికులు ఎలాంటి అంతరాయం లేకుండా తమ తమ గమ్యస్థానాలు చేర్చేందుకు వీలైనంత త్వరగా కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.

## వైసిపిలో ముందస్తు ఎన్నికల భయం

### మహానాడు మేనిఫెస్టోతో వణుకు
### అందుకే ముందస్తుకు వెళ్లేది లేదంటూ ప్రకటనలు
### ఘాటు విమర్శలు చేసిన వర్ల రామయ్య



అమరావతి,జూన్6 : ముందస్తు ఎన్నికలకు వైసీపీ ఎందుకు భయపడుతుందని టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. ఆ పేరు చెబితేనే నేతలు ఎందుకు గజగజ వణుకుతున్నారని అన్నారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లమని మంత్రి పెద్దిరెడ్డి చెప్పడం.. జగన్ భయపడి.. తోకముడిచినట్లు కాదా అని అన్నారు. మహానాడు లో చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో చూచి సీఎం జగన్.. వైసీపీ నేతలు భయపడిపోతున్నారని వ్యాఖ్యానించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. వై నాట్ 175 అన్న జగన్ ప్రగల్భాలు ఏమయ్యాయి? కుప్పం కొడతామని డాంబికాలు పలికారు ఏమైంది? ఇప్పుడేమో ఎన్నికలపై ఎందుకు పేద, బీద పలుకులు పలుకుతున్నారు? భయపడ్డారా? వైసీపీ మళ్లీ గెలిచే అవకాశం లేదని గ్రహించే ఒక్క రోజు కూడా అధికారాన్ని వదులుకోమని ముఖ్య మంత్రి లాంటి పెద్దిరెడ్డి అంటున్నారు. 4 ఏళ్లకే జగన్ పాలన గురించి ప్రజలకు అర్థమైంది. వైనాట్ 175 కాదు.. కనీసం ప్రతిపక్ష హోదా దక్కే పరిస్థితి లేదని గ్రహించి నట్లున్నది. పెద్దిరెడ్డి సామ్రాజ్యంలో జగన్ వేలు పెట్టలేరు? పెద్దిరెడ్డిది ముఖ్యమంత్రి స్థాయి కాదని జగన్ చెప్పగలరా? కేంద్ర పెద్దలను చంద్రబాబు కలవడంతో జగన్.. ఆయన బృందం బెంబేలెత్తిపోతు న్నారని ఎద్దేవా చేశారు. జగన్ ఆటలు ఇక సాగవు. అన్ని విషయాల్లోనూ జగన్ పీకల్లోతు కూరుకు పోయారు. రెండు కోట్ల రిస్ట్ వాచ్ వాడే వ్యక్తి, రూ.4 వేలు ఖరీదైన వాటర్ బాటిల్ తాగే వ్యక్తి. లక్షా 40 వేల రూపాయలు చెప్పులు ధరించే జగన్ పేదవాడా? 2004 కంటే ముందు పేదవాడుగా ఉన్న జగన్. 2019 తర్వాత అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రిగా ఎలా రూపాంతరం చెందారని ప్రశ్నలు సంధించారు. శిఖండి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ వేల కోట్లు అక్రమంగా సంపాదించింది నిజం కాదా? అవినీతి సొమ్మును కాపాడుకునేందుకే జగన్ పార్టీ పెట్టారు

## హనుమాయమ్మ మృతిపై జోక్యం చేసుకోండి: చంద్రబాబు


అమరావతి: ప్రకాశం జిల్లాలో తెదేపా నేత భార్య, హనుమాయమ్మ మృతిపై డీజీపీ సహా పలువురు అధికారులను ఆ పార్టీ అధినేత చంద్రబాబు లేఖలు రాశారు. ఎస్సీ మహిళ మృతిపై జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు జాతీయ ఎస్సీ కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్కు కూడా లేఖలు రాశారు. హనుమాయమ్మ మృతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలని కోరారు. ఘటనలో వైకాపా నేతలకు పోలీసుల సహకారంపైనా విచారించాలన్నారు. మృతురాలి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని, ఆమె



కుమార్తెకు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టంగుటూరు మండలం రావివారిపాలేనికి చెందిన తెదేపా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుధాకర్ భార్య హనుమాయమ్మను సోమవారం కొండలరావు అనే వ్యక్తి ట్రాక్టర్తో ఢీ కొట్టి హత్య చేసిన సంగతి తెలిసిందే. కొండపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి అనుచరుడిగా సుధాకర్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. సుధాకర్ భార్య హనుమాయమ్మ అదే గ్రామంలో అంగ న్వాడీ టీచర్. స్థానిక వైకాపా నాయకుడు సవలం కొండలరావు, సుధాకర్ కుటుం బాల మధ్య పొలం తగాదాలున్నాయి. సోమవారం వైకాపా నియోజకవర్గ బాధ్యుడు వరికూటి అశోక్బాబు తూర్పునాయుడుపాలెంలోని ఎమ్మెల్యే స్వామి ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టారు. దీన్నిఅడ్డుకునేందుకు తెదేపా శ్రేణులతోపాటు సుధాకర్ ఉదయాన్నే తూర్పునాయుడుపాలెం వెళ్లారు. ఇదే సమయంలో ఉదయం అంగన్వాడీ పాఠశాలకు వెళ్లిన హనుమాయమ్మ.. మధ్యాహ్న సమయంలో ఇంటికి వచ్చారు. ఇంటి ఎదుట రహదారి పక్కన నిల్చుని కుమార్తె మాధురిని మంచినీళ్లు తేవాలని పిలిచారు. ఆమె నీళ్లు తెచ్చి తల్లికిచ్చి తిరిగి లోపలికి వెళ్లారు. ఇంటి గోడ పక్కన నిల్చుని మంచినీళ్లు తాగుతున్న హనుమాయమ్మను అప్పటికే అక్కడ ట్రాక్టర్తో వేచి ఉన్న సవలం కొండలరావు వేగంగా వెనక్కి వచ్చి గొర్రుతో ఢీకొట్టాడు. కింద పడిన ఆమె ఇంకా ప్రాణాలతో ఉందేమో అనే అనుమానంతో మరోసారి ట్రాక్టర్తో తొక్కించడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది.

## గ్రామవార్డు సచివాలయ వ్యవస్థ సేవలు భేష్...


### కేంద్ర జల జీవన్ మిషన్ కార్యదర్శి విని మహాజన్



విజయవాడ,జూన్6 : గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అన్ని రకాల సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచటం అభినందనీయమని కేంద్ర జల జీవన్ మిషన్ కార్యదర్శి విని మహాజన్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం జూపూడి, మైలవరం మండలం పొందుగుల గ్రామాలలో ఆమె మంగళవారం పర్యటించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, సురక్షిత మంచినీటి లభ్యత అంశాలలో కేంద్రం అందిస్తున్న నిధులతో చేపట్టిన కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. జూపూడి గ్రామం ఇప్పటికే బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా కేంద్రం గుర్తించిందన్నారు. అలాగే సురక్షిత మంచినీరు కూడా గ్రామ ప్రజలకు అందిస్తున్న తీరును ఆమె అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ పనితీరును, సచివాలయాలు అందిస్తున్న సేవలను ఆమె కొనియాడారు. ఇటువంటి వ్యవస్థ రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన అభినందనీయమన్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న రైతు భరోసా కేంద్రం, చెత్త నుంచి సంపద తయారు చేసే వ్యవస్థ కూడా గ్రామీణ ప్రజల అవసరాలు తీర్చేందుకు బాగా ఉపయోగపడతాయన్నారు. ఆయా వ్యవస్థల అధికారులతో ఆమె ముఖాముఖిగా మాట్లాడి పలు వివరాలను తెలుసుకున్నారు. చెత్త నుండి సంపద తయారుచేసే కేంద్రాల పనితీరును ఆమె ప్రశంసించారు. గ్రామంలోని విద్యా వ్యవస్థ గురించి అధికారుల నుంచి సమాచారం సేకరించారు. గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకే కేంద్రం వివిధ పథకాలకు నిధులు అందిస్తోందని కేంద్ర జల జీవన్ మిషన్ కార్యదర్శి వినీ మహాజన్ అన్నారు. గ్రామీణ మహిళల రక్షణ కోసం నియమించిన మహిళా సంక్షేమ కార్యదర్శితో మాట్లాడుతూ గ్రామాల్లో మహిళల రక్షణకు తీసుకుంటున్న చర్యల వివరాలు సైతం ఆమె పూర్తిస్థాయిలో తెలుసుకున్నారు. డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను కేంద్రంలోని వైద్యుల ద్వారా తెలుసుకొని వారిని అభినందించారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పోషకాహారం వంటి అంశాలను తెలుసుకునేందుకు గ్రామంలోని, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. డ్వాక్రా మహిళలతో కూడా ఆమె మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల పనితీరు బాగుంటేనే గ్రామీణ మహిళల జీవితాలు సంతోషంగా ఉంటాయని అన్నారు . గ్రామాల అభివృద్ధికి వివిధ పథకాలకు వస్తున్న నిధుల వివరాలను రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక ప్రధానకార్యదర్శి బుడితి రాజశేఖర్, కేంద్రం ప్రభుత్వ నిధులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డిల్లీరావు వివరించారు.

## అద్దెదారులకూ ఉచిత విద్యుత్ వర్తింపు: సిద్దరామయ్య

బెంగళూరు: గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్కు అద్దెదారులతోసహా గృహ వినియోగదారులందరూ అర్హులేనని, ఈ పథకం జులై 1వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య మంగళవారం ప్రకటించారు. గృహజ్యోతి పథకంపై 200 యూనిట్ల ఉచిత విద్యుత్కు సంబంధించిన మార్గదర్శకాలను సోమవారం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసింది. అద్దెకు నివసించేవారు సైతం ఈ పథకానికి అర్హులేనని ముఖ్యమంత్రి నేడు ప్రకటించారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ను వినియోగించుకునే పేదలు బిఉ?లలు చెల్లించవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు. ఈ పథకం అద్దెదారులకు కూడా వర్తిస్తుందని మంగళవారం నాడిక్కడ విలేకరులకు ముఖ్యమంత్రి తెలిపారు. వాణిజ్య వినియోగదారులకు ఈ పథకం వర్తించదని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉచిత విద్యుత్తో సహా ఐదు వరాలను కాంగ్రెస్ ప్రకటిచింది. గతంలో యడియూరప్ప ప్రభుత్వం తీసుకువచ్చిన గోవధ నిషేధ చట్టాన్ని పునఃపరిశీలించాలని తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సిద్దరామయ్య గట్టిగా సమర్థించారు. దీనిపై నిరసన తెలియచేసే నైతిక హక్కు బిజెపికి ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. అధికారంలో ఉన్నపుడు బిజెపి రాష్ట్రాన్ని దోచుకుని రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఏం చేయాలో తెలియకే బిజెపి నాయకులు నిరసనలు తెలుపుతున్నారని ఆయన దుయ్యబట్టారు. రైతులకు రోజుకు 10 గంటల ఉచిత విద్యుత్, రైతు రుణాల మాఫీ, నీటిపారుదల రంగానికి రూ. 1.5 కోట్ల కేటాయింపు వంటి ఏ ఎన్నికల హామీని బిజెపి నెరవేర్చలేకపోయిందని ఆయన అన్నారు ప్రజాఅనుకూల చర్యలలో తప్పులు వెదకడానికి బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.



అధికారంలో ఉన్నపుడు ఈ బిజెపి నాయకులు ప్రజావ్యతిరేక చర్యలతో రాష్ట్రాన్ని లూటీ చేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్రతిష్టపాల్జేసిన వీళ్లు ఇప్పుడు తమకు నీతులు చెప్పడానికి బయల్దేరారని ఆయన ఎద్దేవా చేశారు.

# సంపాదకీయం

బుధవారం, 07-06-2023

## గాలిలో దీపంలా రైళ్ల భద్రత

భారత రైల్వే ప్రయాణీకుల భద్రతను గాలిలో దీపంగా మార్చేసిందనడానికి ఒడిశాలోని బాలాసూర్ వద్ద జరిగిన ఘోర ప్రమాద సంఘటన నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో చోటు చేసుకున్న మూడు రైళ్ల ఢీ ఘటన భారతీయ రైల్వేల భద్రతపై మరోసారి సందేహాల్ని రేకెత్తించింది. అంతే కాదు ఘటన జరిగిన ఒడిశా.. రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్వరాష్ట్రం కూడా కావడంతో ఆయన కూడా ఇరుకునపడ్డారు. ఇన్నాళ్లు కవచ్ పరిజ్ఞానం దేశమంతా వాడేస్తున్నామంటూ ఇక రైల్వే ప్రమాదాలే జరగవన్న రీతిలో ఊదరగొట్టిన కేంద్రానికి ఈ ఘటనను ఎలా సమర్ధించుకోవాలో తెలియడం లేదు. ఒడిశాలోని బహనాగ్ వద్ద జరిగిన కోరమాండల్, హౌరా–బెంగళూరు, గూడ్స్ రైళ్ల ఢీ ఘటన రైల్వేల్లో భద్రతా లోపాల్ని మరోసారి ఎత్తిచూపింది. ముఖ్యంగా కరోనా తర్వాత చోటు చేసుకున్న మార్పులతో వందే భారత్ రైళ్లను నడుపుతున్న రైల్వే ఈ ఘటనతో ఒక్కసారిగా ఆత్మరక్షణలో పడిపోయింది. ఇలాంటి ట్రాక్ లు, సిగ్నలింగ్ సిస్టమ్ లను ఉంచుకుని వందే భారత్ రైళ్లను నడిపితే ఊహకందని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తేలిపోయింది.వందల మంది మృత్యువాత పడిన ఆ సంఘటనకు సంబంధించి సహాయక చర్యలు ఒక వైపు సాగుతుండగానే అదే ఒడిశాలో ఒక గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఒడిశాలోని బర్గఢ్ జిల్లాలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. సున్నపు రాయి లోడుతో వెళుతున్న ఈ రైలు సంబర్ధార వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం సంభవించకపోయినపటికీ రైల్వే శాఖ నిర్లక్ష్యం పెను ప్రమాదం తరువాత కూడా ఇసుమంతైనా తగ్గకుండా కొనసాగుతోందనడానికి నిదర్శనంగా ఈ ఘటన నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో కూడా నిన్న రాత్రి మచిలీపట్నం, తిరుపతి ఎక్స్ ప్రెస్ రైల్లో మంటలు చెలరేగాయి. ప్రయాణీకుల అప్రమత్తతతో పెను ముప్పు తప్పింది. ఈ ఘటన గుంటూరు స్టేషన్ కు సమీపంలో జరిగింది. చక్రాల రాపిడి కారణంగా మంటలు చెలరేగాయని రైల్వే శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందుకు లూబ్రికెంట్లు అయిపోవడమే కారణమంటున్నారు. ప్రయాణీకులు అప్రమత్తమై వెంటనే చైను లాగి రైలును ఆపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. దాదాపు రెండు గంటల తరువాత రైలు అక్కడ నుంచి తిరుపతికి బయలుదేరింది. వరుస ప్రమాదాలతో రైలు ప్రయాణమంటేనే జనం భయపడే పరిస్థితి తలెత్తింది. ఒక బాలాసూర్ వద్ద మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదానికి సిగ్నల్ సెట్టింగ్ లను ఎవరో మార్చివేయడమే కారణమని స్వయంగా రైల్వే మంత్రి చెప్పడంతో అసలు రైళ్లలో ప్రయాణం ఏ మాత్రం సేఫ్ కాదని పలువురు విమర్శస్తున్నారు. కవచ్ రక్షణ ఉన్నా ఆ ప్రమాదాన్ని నిలువరించే పరిస్థితి లేదన్న రైల్వే మంత్రి ప్రకటన ప్రజలలో ఆందోళనను మరింతగా పెంచుతోంది. ఎవరిష్టం వచ్చినట్లు వారు సెట్టింగ్ లను మార్చేస్తే ఇక రైల్వే శాఖ భద్రతకు ఏం పూచిపడగలుగుతుందని ప్రశ్నిస్తున్నారు. సమగ్ర దర్యాప్తు, దర్యాప్తునకు ఉన్నత స్థాయి కమిటీ వంటి ఊకదంపుడు ప్రకటనలతో సరిపుచ్చడం కాకుండా.. కోరమాండల్ ఎక్స్ ప్రెస్ ప్రమాద ఘటనకు కారణమైన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అన్నిటికీ మించి రైల్వే శాఖలో నిర్లక్ష్యం ఏ మేరకు పేరుకు పోయిందనడానికి రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాల గురించి ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారి ఒకరు మూడు నెలల కిందటే హెచ్చరించినా.. ఆ లోపాల సవరణ దిశగా ఏ చర్యా తీసుకోకపోవడమే నిదర్శనం. ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్‌లో మార్పు కారణంగానే కోరమాండల్ ఎక్స్ ప్రెస్ ప్రమాదం జరిగిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రాథమికంగా వెల్లడించిన నేపథ్యంలో– ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ వైఫల్యాన్ని ఆ ఉన్నతాధికారి గతంలోనే ఎత్తిచూపిన విషయం చర్చనీయాంశంగా మారింది. నైరుతి రైల్వే జోన్ ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ తన ఉన్నతాధికారులకు ఈ ఏడాది ఫిబ్రవరి 9న ఓ లేఖ రాశారు. ఫిబ్రవరి 8న సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు త్రుటిలో ఘోర ప్రమాదం తప్పింది. నాడు వాస్తవానికి అప్ మెయిన్ లైన్‌లో వెళ్లేందుకు ఆ రైలుకు తొలుత అనుమతి లభించింది. కానీ కొద్దిదూరం వెళ్లాక డౌన్ మెయిన్ లైన్‌లో వెళ్లేలా ఇంటర్‌లాకింగ్ ఉండటం కనిపించింది. దాన్ని గుర్తించిన లోకో పైలట్ అప్రమత్తమయ్యారు.రైలును వెంటనే నిలిపివేశారు. ఇంటర్‌లాకింగ్ ఉన్న ప్రకారం వెళ్లి ఉంటే ఘోర ప్రమాదం జరిగి ఉండేదే. సిగ్నలింగ్ వ్యవస్థలో తీవ్ర లోపాలు ఉన్నాయని ఈ ఉదంతం స్పష్టం చేస్తోందన్నది ఆ లేఖ సారాంశం.

# వారాహి యాత్రపైనే కోటి ఆశలు



రాజమండ్రి, జూన్ 6, 'ప్రజాభిమాన్ని సంపాదించే అవకాశం అరుదుగా కోట్లల్లో ఒక్కరికే వస్తుంది. ఆ అవకాశం వారాహి యాత్ర ద్వారా పవన్ కల్యాణ్‌కి వచ్చింది. ఈ యాత్రలో ఆయన ప్రతి సామాజిక వర్గాన్ని, అన్ని వృత్తుల వారిని కలవాలి..' పీపుల్స్ పల్స్ రీసెర్చర్ జి.మురళీకృష్ణ విశ్లేషణ, అభిప్రాయం.ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూస్తా', 'వైఎస్సార్సీపీ విముక్త పాలనే లక్ష్యం'.. ఈ రెండు ప్రకటనలు చేసిన తర్వాత జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ గురించి, ఆయనలో వచ్చిన పరిపక్వత గురించి ఆలోచించేలా చేశాయి. ఆంధ్ర రాజకీయాల్లో తన పాత్ర ఏంటో పవన్ అర్థం చేసుకున్నారు. అందుకే, ముందు ఓట్లు, సీట్లు తేవాలని, తర్వాతే ముఖ్యమంత్రి పదవి అడగాలని జనసేన కార్యకర్తలకు కొంతకాలంగా వివరంగా చెప్తున్నారు.ఈ సంవత్సరం మొత్తం పొత్తులపై తన వైఖరిని, రాబోయే కాలంలో తన రాజకీయ లక్ష్యాన్ని వివరిస్తూ కార్యకర్తలను మానసికంగా ఎన్నికల యుద్ధానికి సిద్ధం చేస్తున్నారు. ఇదే విషయమై ఇప్పుడు ఆయన ప్రజలనూ ఒప్పించేలా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా జనసేన సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తలపెట్టిన వారాహి యాత్ర ఈ నెల 14న అన్నవరంలోని సత్యనారాయణ స్వామి సన్నిధి నుంచి ప్రారంభం కాబోతుంది. యాత్ర పేరిట జనంలోకి వెళ్తున్న జనసేనానికి ఇదొక అగ్నిపరీక్ష..మొదటి విడతలో అన్నవరం నుంచి భీమవరం వరకు పదకొండు నియోజకవర్గాల్లో ఈ యాత్ర ఉంటుంది. దీన్ని బట్టి చూస్తే పవన్ ముందుగా తనకు పట్టున్న ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో విడతలవారీగా యాత్ర చేయనున్నారు. 2009లో పవన్ అన్నయ్య చిరంజీవి ప్రజారాజ్యం పార్టీకి, 2019లో పోటీ చేసిన తన జనసేన పార్టీకి అత్యధిక ఓట్లు కూడా గుంటూరు నుంచి విశాఖపట్నం మధ్య ఉన్న ఈ ప్రాంతంలోనే వచ్చాయి.కర్ణాటకలో జేడీ(ఎస్) తనకు పట్టున్న ఓల్డ్ మైసూర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్టుగానే, జనసేన కూడా తన బలమేంటో గుర్తించి, తనకు పట్టున్న ప్రాంతంపైనే దృష్టి పెట్టడటం ఆ పార్టీకి శుభ పరిణామమే. కానీ ఇక్కడ ఒక చిక్కుముడి కూడా ఉంది. ఇతర ప్రాంతాలతో పోలిస్తే గోదావరి జిల్లాల్లో కుల వైషమ్యాలు చాలా ఎక్కువ. ఈ సున్నితమైన అంశంలో జోక్యం చేసుకోవడం అంత సులభం కాదు. కాబట్టి కులాల మధ్య ఐక్యత సాధించడానికి జనసేనాని పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు రాకపోతే, యాత్ర లక్ష్యం దారితప్పి గమ్యం చేరడం కష్టంగా మారొచ్చు!కులాల వారిగా ఆత్మీయ సమ్మేళనాలు పెట్టి ఉత్తరప్రదేశ్‌లో బ్రాహ్మణులు, దళితుల మధ్య ఐక్యత సాధించిన మాయావతి 2007లో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. ఇదే సూత్రాన్ని జనసేన కూడా గోదావరి జిల్లాల్లో అనుసరించాలి. స్థానికంగా ఉండే అన్ని వర్గాల వారిని పవన్ కల్యాణ్ కలుపుకుంటూ వెళ్తూ ముందుకు సాగుతారని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఇక్కడ కేవలం మాట్లాడితే సరిపోదు. వారి మధ్య సఖ్యత తీసుకురావడానికి భరోసా ఇవ్వాలి. తమ పార్టీ అందరితో కలిసి ఉంటుందనే సామాజిక భావనను వారిలో పెంపొందించాలి. ఆయా వర్గాలకు తను ఏ విధంగా న్యాయం చేస్తారో వివరించాలి. జనసేన ఏడు సిద్ధాంతాల్లో ముఖ్యమైన 'కులాలను కలిపే ఆలోచనా విధానం' 'మతాల ప్రస్తావన లేని రాజకీయం' అంశాలను జనసేన క్షేత్ర స్థాయిలో ఎలా అమలు పరచగలదనేది ఈ యాత్రతో స్పష్టమవుతుంది. కాపు సామాజిక వర్గం వారు యాత్రలో కచ్చితంగా పవన్ కల్యాణే సీఎం కావాలని నినాదాలిస్తారు. వారు అలా ఆశించడంలో కూడా తప్పు లేదు. కానీ ఈ సవాల్‌ని అధిగమించి వారికి నచ్చచెప్పి అన్ని వర్గాలను తన వైపు తిప్పుకోవాల్సిన బరువైన బాధ్యత జనసేనానిపై ఉంది.అధికార వైఎస్సార్సీపీని తిట్టడానికే అయితే ఈ వారాహి యాత్ర వల్ల ఏ ఉపయోగమూ ఉండదు. వైఎస్ఆర్‌సీపీ పాలన వల్ల అష్ట కష్టాలు పడుతున్న ప్రజలకు వాటిని పవన్ యాత్రలో మళ్లీ ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అవసరం లేదు. ప్రజలను ఆ కష్టాల నుండి గట్టెక్కించడానికి జనసేన దగ్గర ఎలాంటి ప్రణాళికలున్నాయి? వాటిని ఎలా అమలు చేస్తారనేదే ఈ యాత్ర లక్ష్యం కావాలి. జనసేన చెప్పుకుంటున్నట్టుగా ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం ఈ మూడు నినాదాలను ఎలా జోడిస్తారు? ఎలా ఈ మూడు లక్ష్యాలను సమతుల్యంలో నెరవేరుస్తారో పవన్ తన యాత్రలో ప్రజలకు వివరించాలి.ఇప్పటికే టీడీపీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టో జగన్ అందిస్తున్న నగదు బదిలీకి కొనసాగింపుగానే కనిపించింది. కొంచెం కూడా కొత్తదనంలేని ఆ మేనిఫెస్టోలో రాష్ట్ర గతిని, ప్రగతిని మార్చే అద్భుతాలేమీ లేవు. ప్రజలు అభివృద్ధిని, ఉద్యోగాలను, మౌలిక సదుపాయాలను కోరుకుంటున్న తరుణంలో దాని కోసం ప్రత్యేకంగా జనసేన ఇప్పుడేం చేయగలనేది ప్రశ్న. టీడీపీతో పొత్తుపెట్టుకుని 'కామన్ మినిమమ్ ప్రోగ్రాం' ద్వారా యూపీఏ–1లో కమ్యూనిస్టులు పోషించిన పాత్రను జనసేన పోషించగలదని చెప్పేందుకు కూడా ఈ యాత్రను జనసేన పూర్తిగా ఉపయోగించుకోవాలి. టీడీపీ ప్రకటించిన మిని మేనిఫెస్టోని సైతం మార్చగల శక్తి సామర్థ్యాలు తమ పొత్తుకు ఉంటుందని జనసేనాని ప్రజల్లో నమ్మకం కలిగించాలి.ప్రతి నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ రెండు రోజులపాటు ఉండేలా యాత్రకు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. స్వయంగా ప్రజల బాధలను తెలుసుకునేందుకు, క్షేత్ర స్థాయి పరిస్థితులను స్వయంగా అంచనా వేసేందుకు ఆయనకు ఇది అందివచ్చిన సదావకాశం. గజమాలలు, జగన్‌పై తిట్ల దండకంతో సమయం వృథా చేయకుండా ఈ రెండు రోజుల్లో ఆయన 80 శాతం సమయాన్ని స్థానిక సమస్యలు, 10 శాతం రాష్ట్ర సమస్యలపై, 10 శాతం అధికార పార్టీ వైఫల్యాలపై మాట్లాడుతూ వాటికి పరిష్కారాలను సూచిస్తే మంచిది. స్థానిక సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపుతామో అక్కడే వివరించాలి. దీనికోసం పవన్ కల్యాణ్ బృందం స్థానిక సమస్యలపై లోతుగా పరిశోధన చేసి సరైన పరిష్కారాలతో రోజువారి నివేదికలు అందిస్తూ ఓటర్ల మనసు గెలుచుకోగలిగితే యాత్ర లక్ష్యం నెరవేరి 'వారాహి' విజయవంతం అవుతుంది.యాత్రలో భాగంగా రోజూ ఉదయం 9 గంటలకు ప్రజా వినతులు స్వీకరించి, పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా మాట్లాడతారని కూడా చెప్పారు. అయితే గతంలో నిర్వహించిన జనవాణిలో కూడా పవన్ వినతులు స్వీకరించారు. సమస్యలపై వచ్చిన వినతుల ఆధారంగా ఏదైనా కార్యాచరణ ప్రకటిస్తారా? వినతులకు పరిష్కారం చూపించేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేస్తారు? భవిష్యత్తులో తమ ప్రభుత్వం వస్తే ఆ సమస్యలకు ఎలాంటి పరిష్కారం లభిస్తుంది? వంటి విషయాల్లో కూడా ఈ యాత్ర ద్వారా ప్రజలకు ఒక స్పష్టత వస్తుంది. యాత్రలో రోజూ స్థానిక జనసైనికులు, వీర మహిళలతో పార్టీ బలోపేతం మీద దిశానిర్దేశం ఉంటుందని కూడా చెప్తున్నారు. పార్టీ నిర్మాణ లోపాల వల్ల గత పదేళ్లలో జనసేనానితో కలిసి దగ్గరగా పని చేసే అవకాశం రాలేదు. ఈ యాత్ర ద్వారా పవన్ కార్యకర్తలతో అనుబంధం పెంచుకోవాలి. తాను అందరి వాడినని పవన్ ఈ యాత్ర ద్వారా తెలియజేయాలి. 2019లో జనసేన పార్టీ నిర్మాణం సరిగ్గా లేదు. అప్పుడు జనం లక్షలాదిగా తరలివచ్చినా, ఆ సంఖ్య ఓట్లుగా మారలేదు. కానీ, ఈసారి గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో జనసేనకు బూత్ లెవల్ నుంచి నాయకులు ఉన్నారు. పార్టీ నిర్మాణం వల్ల బలంగా మారిన నెట్వర్క్‌ని ఉపయోగించుకొని తాను పార్ట్‌టైమ్ పొలిటీషియన్ కాదనే గట్టి సందేశాన్ని పవన్ ఈసారి అందిస్తారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. విభజన హామీలు తీర్చడంలో బీజేపీ, విభజన హామీల కోసం కొట్లాడటంలో టీడీపీ, జనసేన, వైఎస్సార్సీపీ విఫలం కావడంతో ప్రజలు కోపంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జనంలోకి వస్తున్న పవన్, బీజేపీతో ఎందుకు జత కట్టారో కూడా చెప్పాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. జనసేన అధికారంలోకి వస్తే విభజన హామీల అమలుకు ఏం చేస్తారో కూడా చెప్పాలి. అదే మాటను బీజేపీతోనూ చెప్పించాలి. అప్పుడే జనసేనానిపై విశ్వసనీయత పెరుగుతుంది. ఇక ప్రజల దగ్గరికి ఏ నాయకుడు వచ్చినా ఆహ్వానించాల్సిందే. ప్రజలను చదివినవాళ్లే చరిత్రలో గొప్ప నాయకులుగా పేరు సంపాదించుకున్నారు.ప్రజాభిమాన్ని సంపాదించే అవకాశం అరుదుగా కోట్లల్లో ఒక్కరికే వస్తుంది. ఆ అవకాశం వారాహి యాత్ర ద్వారా పవన్ కల్యాణ్‌కి వచ్చింది. ఈ యాత్రలో ఆయన ప్రతి సామాజిక వర్గాన్ని, అన్ని వృత్తుల వారిని కలవాలి. వారాహి దిగి స్థానిక ప్రజలతో మమేకమై, వారు ఎలా ఆలోచిస్తున్నారు? వారి సమస్యలు ఏంటో, వారి ఆకాంక్షలు ఏంటో తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. జనహితం కోసం జనసేన ఏం చేస్తుందో చాటి చెప్పాలి. ఈ యాత్ర జనహితార్థం జరిగితేనే 'జనసేనాని యాత్రకు జనం వస్తారు కానీ, ఓట్లు పడవు' అనే ముద్ర చెరిగిపోతుంది. అప్పుడే జనసేన కల నిజమవుతుంది ...ఈ యాత్ర జనహిత యాత్రగా మారుతుంది.

## అనకాపల్లిలో బీర్లే..బీర్లు



విశాఖపట్టణం, జూన్ 6, ఇల్లు కాలి ఒకడు ఏడుస్తుంటే.. చుట్టకి నిప్పు కావలన్నాడట ఇంకొకడు.. ఈ సామెత మన దగ్గర ఫుల్ ఫేమస్.. అలాంటి ఘటనే తాజాగా ఏపీలో చోటుచేసుకుంది. ఒకరేమో కష్టాల్లో ఉంటే.. మందు బాబులు మాత్రం ఖుషి ఖుషీగా ఛీర్స్ చెప్పుకున్నారు.. అనకాపల్లి జిల్లాలో బీరు వ్యాన్ బోల్తా మందుబాబులకు కలిసి వచ్చింది. కసింకోట మండలం పరవాడపాలెం హైవేపై బీరు లోడుతో వెళ్తున్న వ్యాన్ బోల్తా పడింది. దీంతో.. వ్యాన్ లో ఉన్న బీరు బాటిళ్లు భారీగా పగిలిపోయాయి. వందలాది లీటర్ల బీరు.. రోడ్డు పాలైంది. విషయం తెలుసుకున్న అటువైపుగా వెళ్తున్నా వాహనదారులు, సమీప గ్రామస్తులు అక్కడకు పరుగులు పెట్టారు.పాపం బోల్తా పడిన వ్యాన్‌తో ఆ డ్రైవర్ తల పట్టుకుంటే.. వీళ్లంతా సందట్లో సడేమియా అన్నట్టు పగలకుండా ఉన్న మిగిలిన బాటిల్లను ఎత్తుకు వెళ్లేందుకు పోటీపడ్డారు. దొరికిన వాళ్లకు దొరికినంత అన్నట్టుగా.. బీరు బాటిళ్ల కోసం ఎగబడ్డారు. పగిలిన బాటిల్ల గాజు పెంకులు గుచ్చుకుంటాయి అన్న భయం కూడా లేకుండా.. బీరు బాటిల్లు ఎత్తుకెళ్లేందుకు పరుగులు తీశారు.అసలే వేసవికాలం కదా.. ఎత్తుకెళ్లిన రెండు బీర్లు ఫ్రిజ్లో పెడితే చిల్లుగా లాగించేవచ్చని ఎగబడ్డారు. అవసరమైన వాళ్ళు ఎత్తుకెళ్తుంటే.. వాళ్లని చూసినా మిగతా వాళ్ళు నోరెళ్లపెట్టారు. అనకాపల్లి డిపో నుండి నర్సీపట్నంకు బీరు లోడు తో వెళ్తుంది వ్యాన్. ఈ సమయంలో లారీ బోల్తా పడటంతో జరగాల్సినదంతా జరిగిపోయింది..

## పూజల పేరుతో మోసం

గుంటూరు, జూన్ 6, (న్యూస్ పల్స్)మనిషిలో నమ్మకం అత్యాశను ఆసరా చేసుకొని దైవం పేరుతో చేస్తున్న మోసాలకు అంతేలేకుండా పోతుంది. తాజాగా ఓ గురువు పూజల పేరుతో మోసం చేస్తూ అమాయకుల నుంచి డబ్బులను తీసుకుంటున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఇంకా సినిమా డైలాగ్ లో చెప్పాలంటే మార్కెట్ లో నయా దేవుడు వచ్చాడనే విధంగా గుంటూరు జిల్లాలో ఓ నయా మోసం బయటపడింది. పూజల పేరుతో ఓ గురూజీ మోసాలకు పాల్పడుతున్నాడు. ఓ మహిళ నుంచి డబ్బులు తీసుకుని లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ మహిళ ఇంట్లో దేవుడి ఫోటోలు కాలిపోయాయి.. ఇదేమైనా అపశకునమా అనే అనుమానంతో గురూజీని ఆశ్రయించింది. ఆ మహిళ బలహీనతను ఆసరా చేసుకున్న గురూజీ సరికొత్త ప్లాన్ ను వేశాడు. ఇంట్లో పూజలు చేయాలంటూ ఆ మహిళ నుంచి రూ. 28వేల వసూలు చేశాడు. అంతేకాదు క్రమంగా ఆ మహిళతో పరిచయం పెంచుకొని.. ఆమె బలహీనతను ఆసరాగా తీసుకుని బంగారం తాకట్టు పెట్టించి పదమూడున్నర లక్షలు కాజేశాడు.అయితే గురూజీ అసలు విషయం బయటపడడంతో తన డబ్బులు తిరిగి ఇవ్వాలని మహిళ డిమాండ్ చేసింది. దీంతో ఆమె నుంచి తీసుకున్న డబ్బులివ్వకుండా..గురూజీ తన అనుచరులతో కలిసి ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. అంతటితో ఆగకుండా తిరిగి బాధితురాలిపై ఎస్సీ ఎస్టీ కేసు పెడతామంటూ బెదిరింపులు దిగారు గురూజీ అనుచరులు. దీంతో బాధితురాలు చేసేది ఏమిలేక పోలీసులను ఆశ్రయించింది. కొత్తపేట సీఐ అన్వర్ భాషా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలి నుంచి తీసుకున్న డబ్బులకి ఆధారాలు సేకరిస్తున్నామని చెప్పారు. త్వరలోనే అసలు నిజాలు బయటపెడతామని.. నిందితులను పట్టుకుంటామని సిఐ చెప్పారు.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురు మృతి

### మృతులు నంద్యాల జిల్లా వాసులు

బెంగళూరు కర్ణాటక రాష్ట్రం యదగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తుఫాన్ వాహనం ప్రమాదానికి గురయింది. మంగళవారం తెల్లవారుజామున ఘటన జరిగింది. ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా పదమూడు మందికి గాయాలయ్యాయి. గుల్బర్గాలోని దర్గాకు దైవదర్శనం కోసం వెళుతుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను గుల్బర్గా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు, వెలుగోడు ప్రాంతాలకు చెందిన మునీర్ (40), నయామత్ (40), రమీజా బేగం (50),ముద్దత్ షీర్ (12), సుమ్మి (13)లు గా గుర్తించారు.

## గూడూరు పట్టణంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీలు

గూడూరు గూడూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగా ఒన్ టౌన్ సీఐ అజరత్ బాబు మంగళవారం ఉదయం వాహనాలు ను తనిఖీ చేసారు. వాహనా దారుల వద్ద వాహనాలు కు సంబంధించిన పత్రాలు ను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహన దారుల వద్దా తప్పనసరిగా వాహన ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూసన్ సర్టివ్ కెట్ , లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలపరు ,ముఖ్యంగా వాహనాలు నడిపేవాళ్ళు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. కారు అయితే బెల్టు పెట్టుకొని డ్రైవ్ చేయాలన్నారు, పట్టణం లో బైక్ మీద త్రిబుల్ డ్రైవింగ్ వాహనాలు కు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.,

## శ్రీవారి సుప్రభాత సేవలో ప్రభాస్

తిరుమల తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీహీరో ప్రభాస్ దర్శించుకున్నారు.. ఈరోజు వేకువజామున సాంప్రదాయ దుస్తులు ధరించిన ప్రభాస్ వైకుంఠం–1 గుండా ఆలయ ప్రవేశం చేసారు.. .. సుప్రభాత సేవలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందారు ప్రభాస్.. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. మధ్యాహ్నం మూడు గంటల వరకూ ప్రభాస్ తిరుమలలోనే బస చేసి, ఆ తర్వాత తిరుపతిలోని తారకరామ స్టేడియంలో జరిగే ఆదిపురుష్ ఫ్రీ రిలీజ్ ఈవెంట్ కు హాజరు కానున్నారు.. తిరుమలలో ప్రభాస్ ఉన్నారని సమాచారం తెలుసుకున్న అభిమానులు పెద్ద ఎత్తున తిరుమలకు చేరుకున్నారు.. ప్రభాస్ తో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు..

# రాయలసీమపై సైకిల్ గురి

తిరుపతి, జూన్ 6, ఏపీలో ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం దూకుడుగా వ్యవహరిస్తోంది. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఇటీవల మహానాడు రెండో రోజు టీడీపీ మినీ మేనిఫెస్టో ప్రకటించింది. అందులో 6 కీలక హామీలు ఉండగా, దసరా సమయానికి వచ్చే ఎన్నికలకు పూర్తి స్థాయి మేనిఫెస్టోను పార్టీ అధినేత చంద్రబాబు ప్రజల ముందుకు తీసుకురానున్నారు. మరోవైపు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. రాయలసీమలో పాదయాత్ర పూర్తి కావస్తున్న సందర్భంగా నారా లోకేశ్ సీమ మొత్తానికి 3 కీలక హామీలను ప్రకటించనున్నారని తెలుస్తోంది. సీమకు చెందిన టీడీపీ నేతలతో చర్చించి చంద్రబాబు ఈ విషయాలను ఖరారు చేశారని సమాచారం.టీడీపీ మిషన్ రాయలసీమ పేరుతో నారా లోకేష్ త్వరలోనే సీమ ప్రజలకుగానూ మూడు హామీలు ఇవ్వనున్నారని తెలుస్తోంది. మిషన్ రాయలసీమ ప్రణాళికలో భాగంగా అన్నదాత ఆదాయం రెండింతలు చేయడం, నీటి వినియోగం ప్రతీ ఒక్కరి హక్కు, రాయలసీమను యువతకు ఉపాధి కేంద్రంగా మార్చుతామని యువగళం పాదయాత్రలో లోకేష్ ప్రకటించనున్నారని సమాచారం. కడప మునిసిపల్ కార్పొరేషన్ లో రాజ రాజేశ్వరి కళ్యాణ మండపం వేదికగా జరగనున్న కార్యక్రమంలో లోకేష్ ఈ 3 హామీలపై ప్రకటన చేసే అవకాశం ఉంది. ఈ ప్రకటన వచ్చే వరకు ఇందులో ఏమైనా మార్పులు చేసే దిశగా పార్టీ కీలక నేతలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో కమలాపురం నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. చెన్నముక్కపల్లి విడిది కేంద్రంలో కమలాపురం నియోజకవర్గం తప్పెట్ల గ్రామానికి చెందిన సర్పంచ్ గడికోట శాంతి, భర్త సుధాకర్ రెడ్డి, గండిరెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచులు.. గాలి ప్రసాద్ రెడ్డి, దర్శన్ రెడ్డి, మిట్టపల్లికి చెందిన మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, గోనుమాకపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, అంబవరం మాజీ ఎంపీటీసీ ముంతా జానయ్య, సీనియర్ నేతలు రామసుబ్బారెడ్డి, నాగేంద్ర రెడ్డి, దళిత నేతలు కొప్పుల జగన్, అనిల్, చంటితో పాటు పలువురు దళిత యువకులు సోమవారం లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు యువ నేత లోకేష్.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కమలాపురంలో గెలుపేలక్ష్యంగా టీడీపీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. రాక్షసపాలనను అంతమొందిస్తేనే కడప జిల్లా వాసులకు స్వేచ్ఛ కలుగుతుందన్నారు. సీఎం సొంత జిల్లాలోనే ప్రజల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి ఉందని, కడప జిల్లాలోనూ జగన్ పనైపోయిందని లోకేష్ వ్యాఖ్యానించారు. సీఎం జగన్ ను నమ్ముకున్నవారే వైసీపీ నుండి బయటకు వస్తున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ జగన్ కు కడప జిల్లాలో ఎదురుగాలి వీచిందని గుర్తుచేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వారు లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. మిట్టపల్లికి చెందిన 20 కుటుంబాలు, గంగిరెడ్డిపల్లికి చెందిన 30 కుటుంబాలు, గోనుమాకులపల్లికి చెందిన 30 కుటుంబాలు, అలిదిన, పాయసంపల్లి, పడదుర్తి, చడిపిరాళ్లకు చెందిన ఎస్సీలు, ఎస్ఆర్ నగర్, జెబి నగర్ కాలనీ, ఉప్పర్పల్లికి చెందిన 40 కుటుంబాలు, తోలగంగనపల్లికి చెందిన 8 కుటుంబాల వారితో పాటు పలువురు టీడీపీలో చేరారు.

# ఏపీకి బీజేపీ జాతీయ నేతలు

విశాఖపట్టణం, జూన్ 6, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆంధ్రప్రదేశ్ పర్యటన వాయిదా పడింది. ఈ విషయాన్ని బీజేపీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు వెల్లడించారు. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అమిత్ షా జూన్ 8న విశాఖకు రావాల్సి ఉంది. అయితే అమిత్ షా పర్యటన జూన్ 11వ తేదీకి వాయిదా పడిందని సోము వీర్రాజు తెలిపారు. దాంతో 11వ తేదీన విశాఖలో జరగనున్న అమిత్ షా బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో అమిత్ షా, జేపీ నడ్డాలతో భేటీ కావడంతో ఈ బీజేపీ నేతల ఏపీ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది.ప్రధాని నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనపై నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా బీజేపీ అగ్రనేతలు ఏపీలో పర్యటించనున్నారు. మొదట హోంమంత్రి అమిత్ షా, తరువాత బీజేపీ అధ్యక్షుడు నడ్డా చెరో బహిరంగసభలో ప్రసంగించేలా ప్లాన్ చేసింది బీజేపీ. అయితే ఈ నెల 8వ తేదీన విశాఖపట్నం రావాల్సిన అమిత్ షా పర్యటన 11కు వాయిదా పడింది. మోదీ ప్రభుత్వం సాధించిన తొమ్మిదేళ్ల విజయాలపై బహిరంగసభ ఏర్పాటు చేస్తోంది ఏపీ బీజేపీ. ఈ సభలో అమిత్ షా ప్రసంగించనున్నారు. అంతకు ఒకరోజు ముందే, జూన్ 10వ తేదీన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తిరుపతికి రానున్నారు. తిరుపతిలో పార్టీ నేతలు ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించనున్నారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ పై దృష్టి పెట్టాలని బీజేపీ అగ్రనేతలు నిర్ణయించుకున్నారని అందుకే ఇద్దరు అగ్రనేతలు మూడు రోజులలో ఏపీలో పర్యటించాలని భావిస్తున్నారు. బీజేపీ అగ్రనాయకత్వం తెలంగాణ విషయంలో చాలా సమావేశాలు నిర్వహిస్తోంది కానీ.. ఇంకా ఏపీ విషయంలో మాత్రం పూర్తి స్థాయిలో వ్యూహాలు ఖరారు చేయడం లేదు. ఎన్నికలు ముంచుకు వస్తున్న సమయంలో బీజేపీతో పొత్తుల కోసం రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్న ప్రచారం జరుగుతోంది. అంతా ఢిల్లీ స్థాయిలో ఏదో జరుగుతోందని చెబుతున్నారు కానీ రాష్ట్ర నేతలకు పెద్దగా సమాచారం ఉండటం లేదు. పొత్తుల విషయంలో హైకమాండ్ దే తుది నిర్ణయమని.. వారు ఏం చెబితే దాన్ని పాటిస్తామని రాష్ట్ర నేతలు అంటున్నారు. ఇప్పటికే తాము జనసేనతో మాత్రమే ఉన్నామంటున్నారు. ఏపీ బీజేపీ నేతలు పార్టీని బలోపేతం చేసుకునేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు. హైకమాండ్ నిర్దేశించిన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారు. గతంలో ఆరేడు వేల స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహించిన బీజేపీ.. ఇటీవల ప్రజా చార్జిషీట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పెద్ద ఎత్తున బీజేపీ ప్రభుత్వ విజయాలను కూడా ప్రచారం చేశారు. తాజాగా .. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టి 9 ఏళ్లయిన సందర్భంగా నవ వసంతాలు – నవ కుసుమాల పేరిట తొమ్మిది విజయాలను భారీ స్థాయిలో ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు. ఏపీ బీజేపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో గత నెల 30 వతేదీ నుంచి ఈ ప్రచారం ప్రారంభమయింది.

# ఏపీలో విద్యుత్ చార్జీల బాదుడు



విజయవాడ, జూన్ 6, (న్యూస్ పల్స్)ఏపీలో వినియోగదారులపై మళ్లీ విద్యుత్ ఛార్జీల భారం పడింది. కొత్త నిబంధనలతో యూనిట్‌పై 40పైసల చొప్పున వసూలు చేసేందుకు రంగం సిద్ధమైంది. దీంతో సామాన్యులకు కరెంటు వినియోగం షాక్ కొడుతోంది. విద్యుత్ రంగ సంస్కరణలతో విద్యుత్ వినియోగం భారం నానాటికి పెరిగిపోతోంది. ఇప్పటికే ట్రూ అప్ ఛార్జీల పేరుతో నష్టాలను జనం నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్న విద్యుత్ పంపిణీ సంస్థలు తాజాగా మరో గుట్టు చప్పుడు కాకుండా జనంపై మరో భారాన్ని మోపాయి.దాదాపు 15 నెలల కాలంలోనే రకరకాల పేర్లతో మూడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వం నాల్గవ సారి కూడా కొత్త భారం మోపింది. కేంద్ర ప్రభుత్వం తాజా ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నెలనెలా ట్రూఅప్ విధానాన్ని మే నుంచి అమల్లోకి తీసుకొచ్చింది.విద్యుత్ నియంత్రణ మండలి అనుమతి లేకుండానే డిస్కమ్‌లు నేరుగా వినియోగదారులపై భారాలు మోపొచ్చని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపడంతో ఛార్జీల వసూళ్లు మొదలయ్యాయి. ఇందులో భాగంగానే ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో యూనిట్‌కు 40 పైసలు చొప్పున కొత్త భారాన్ని వినియోగదారులపై డిస్కమ్‌లు వసూలు చేస్తున్నాయి.కొత్తగా కలిసిన ఛార్జీలతో మే నెలలో వినియోగదారులకు అధిక బిల్లులు వచ్చాయి. ఇప్పటికే విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రజలపై రెండుసార్లు రూ.5,983 కోట్ల భారం మోపాయి. ట్రూ అప్ పేరుతో రూ.2,900 కోట్లను 2022 ఆగస్టు నుంచి వసూలు చేస్తున్నారు. ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి రూ.3,083 కోట్లను వసూలు చేస్తున్నారు.ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన ఇంధన సర్దుబాటు ఛార్జీలతో నెలకు రూ.280 కోట్లు, ఏడాదికి సుమారు రూ.3 వేలకోట్ల భారం ప్రజలపై పడనుంది. దీంతో వినియోగదారుడు నెలనెల వాడిన విద్యుత్‌తో పాటు ట్రూఅప్, ఇంధన సర్దుబాటు ఛార్జీలకు 15 శాతం అదనంగా చెల్లించాల్సి వస్తోంది.ఓ వినియోగదారుడు నెలకు 489 యూనిట్ల విద్యుత్ వాడితే ఎలక్ట్రిసిటీ స్లాబుల ప్రకారం వినియోగదారునికి బిల్లు రూ.3416 అవుతుంది. దీనికి ఫిక్స్‌డ్, కస్టమర్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ, సర్‌ఛార్జీలు కలిపితే రూ.3575 అవుతుంది. ఈ బిల్లుకు ట్రూఅప్ రూ.55.70, పాత ఇంధన సర్దుబాటు ఛార్జీలు రూ.79.20, కొత్త ఇంధన సర్దుబాటు ఛార్జీలు రూ.213.60 కలుపుకుని రూ.3924 బిల్లు వచ్చింది.రాష్ట్రంలో 1.90 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. మే నెలలో రాష్ట్రంలో సుమారు 7 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. మే నెలలో వాడిన విద్యుత్‌కుఅదనంగా యూనిట్‌కు40 పైసలు చొప్పున డిస్కమ్‌లు వసూలు చేయడంతో సుమారు రూ.280 కోట్ల భారం పడనుంది. ఇప్పటికే 100 యూనిట్లకు ఎపిఎస్‌పిడిసిఎల్ వినియోగదారులు రూ.43, ఇపిడిసిఎల్ వినియోగదారులు రూ.26, సిపిడిసిఎల్ వినియోగదారులు రూ.42 చొప్పున చెల్లిస్తున్నారు.ఇప్పుడు కొత్త ఛార్జీలతో ఎస్‌పిడిసిఎల్ వినియోగదారులు 100 యూనిట్లకురూ.83, ఇపిడిసిఎల్ పరిధిలో వినియోగదారులు రూ.66, సిపిడిసిఎల్ వినియోగదారులు రూ.82 చొప్పున చెల్లించాలి. ఈ ఛార్జీలు మొదటి త్రైమాసికం వరకు మాత్రమే. ఆ తర్వాత మళ్లీ మారిపోతాయి. మూడు, నాల్గవ త్రైమాసికాల్లో ఇవి మారతాయి. రెండో త్రైమాసికంలో ఎస్‌పిడిసిఎల్ వినియోగదారులు రూ.126, ఇపిడిసిఎల్ రూ.110, సిపిడిసిఎల్ రూ.125 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. నెలనెలా ట్రూఅప్ విధానంతో ఏడాది చివరిలో కూడా మరోసారి డిస్కమ్‌లు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి మరోసారి ప్రతిపాదనలు పంపే అవకాశం ఉంది.

# నేడు ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం




ప్రతి ఏడాది జూన్ 07న ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని జరుపుకుంటారు. మొట్టమొదటి సారిగా 2019లో ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. "ది ఫుచర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టి" అనే నినాదంతో జెనీవాలోని అడిస్ అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆహారభద్రత పై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ఏడాది కూడా ఈ దినోత్సవాన్ని సరకొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు.వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.."ఆహార భద్రత ప్రతి ఒక్కరి వ్యాపారం" అనే థీమ్‌గా తీసుకుని ప్రచార కార్యక్రమాలు చేపట్టడమే కాక ఆహార భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం దాని కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి తెలియజేయడమే ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం. ప్రైవేట్ రంగం, పౌర సమాజం, యూఎన్ సంస్థలు, ప్రజలు దీని కోసం పలు చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తోంది.ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారులు మధ్య భాగస్వామ్య బాధ్యత. అంతేకాదు మనం తీసుకునే ఆహారం సురక్షితమైనదేనా అని నిర్ధారించడంలో రైతు నుంచి కూలి వరకు ప్రతి ఒక్కరి పాత్ర ఉంది. ఆహార భద్రత కోసం తగు చర్యలు తీసుకునేలా ప్రపంచ దేశాలను ప్రోత్సహించడం, ఆహార కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చూడడం, ప్రజలు రకరకాల వ్యాధులను ఎదుర్కోనేలా వారికి పౌష్టికరమైన ఆహారం అందుబాటులో ఉండేలా చేయడం వంటివి తమ ప్రధాన ఎజెండాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది.

# మరిన్ని పథకాలతో జగన్

విజయవాడ, జూన్ 6,ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు ఇంకా ఏడాది ఉన్నాయి. అయినా సరే రాజకీయ పార్టీలు ఇప్పటికే వేడి పుట్టిస్తున్నాయి. బహిరంగ సభలు, రోడ్ షోలతో పాటు మ్యానిఫెస్టోలను కూడా విడుదల చేస్తున్నాయి. టీడీపీ ఇప్పటికే తొలి విడత మ్యానిఫెస్టోను విడుదల చేసింది. మూడు ప్రధాన వర్గాలను టార్గెట్ చేస్తూ మ్యానిఫెస్టోను చంద్రబాబు విడుదల చేశారు. మలి విడత మరో మ్యానిఫెస్టోను అక్టోబరులో విడుదల చేస్తామని చెప్పారు. అందులోనూ ఉచిత హామీలు ఎక్కువగానే కన్పిస్తాయన్నది వాస్తవం. అయితే అధికార వైసీపీ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పేరుతో ప్రజల్లోకి వెళుతుంది. జగన్ కూడా త్వరలోనే నియోజకవర్గాల పర్యటనను ప్రారంభించనున్నారు. అన్ని హంగులతో.... అయితే వైసీపీ కూడా తన మ్యానిఫెస్టోను ఈసారి అన్ని హంగులతో విడుదల చేయడానికి సిద్ధమవుతుంది. ఉచితాలతో పాటు అభివృద్ధిపైన కూడా ఈసారి పకడ్బందీగా మ్యానిఫెస్టోను విడుదల చేయడానికి సిద్ధం చేయాలని వైసీపీ అధినేత జగన్ ఆదేశాలు జారీ చేశారట. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక బృందం ఇదే పనిలో ఉందని చెబుతున్నారు. ఓటు బ్యాంకు ఎక్కువగా ఉన్న సామాజిక వర్గాలపై ఈసారి కూడా వరాల జల్లును కురిపించనున్నారు. ప్రస్తుతం తాము అమలు చేస్తున్న పథకాల మొత్తాన్ని కొంత పెంచడంతో పాటు కొత్త పథకాలను కూడా సిద్ధం చేస్తున్నారు. ఇందులో రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలతో పాటు యువత లబ్ది పొందేలా కొన్ని న్యూ స్కీమ్‌లను ఆ బృందం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. జగన్ జిల్లాల పర్యటనలో మ్యానిఫేస్టో అని కాకుండా వరసగా ఒక్కొక్క పథకాన్ని బయటకు చెప్పే అవకాశముందని తెలిసింది. మూడు రాజధానులలోనూ తాను చేయబోయే అభివృద్ధిని కూడా మ్యానిఫేస్టోలో వివరించనున్నారు. మరిన్ని సంక్షేమ పథకాలను.... జగన్ ఇప్పటికే తను గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వెళుతున్నారు. గత ఎన్నికల్లో తాము ఇచ్చిన మ్యానిఫేస్టోలో 98 శాతం పూర్తి




చేశామని ఇప్పటికే వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇక సంక్షేమ పథకాలయితే చెప్పిన తేదీకి లబ్దిదారుల ఖాతాల్లో జమ అయ్యేలా జగన్ బటన్ నొక్కుతున్నారు. ఫలితంగా జగన్ పట్ల లబ్దిదారుల్లో ఒక నమ్మకం ఏర్పడింది. ఈసారి మ్యానిఫేస్టోలో మరింత జనరంజకంగా పెట్టి ఆ నమ్మకాన్ని పెట్టుబడిగా మార్చుకునే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అందుకోసమే జగన్ ఈ నాలుగేళ్ల పాటు పథకాల విషయంలో ఎలాంటి జాప్యం చేయలేదు. చెప్పింది చెప్పినట్లుగానే చేశారు. అదే ఇప్పుడు ఆయనకు ప్లస్ అయ్యే అవకాశాలున్నాయి చంద్రబాబును నమ్మవద్దంటూ ఇప్పటికే స్లోగన్‌తో వైసీపీ ప్రజల వద్దకు వెళుతుంది. గత ఎన్నికల మ్యానిఫేస్టోను అమలు పర్చకుండా చంద్రబాబు ఏ ఏ వర్గాలకు దూరం అయ్యారో... వారిని ఫ్యాన్ గుర్తు నుంచి మరలకుండా జగన్ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసమే మ్యానిఫేస్టోను టీడీపీకి మించి రూపొందించాలన్న లక్ష్యంతో జగన్ ఉన్నారు. ఈసారి అదనంగా మరికొన్ని సంక్షేమ పథకాలు మ్యానిఫేస్టోలో కన్పించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జగన్ ఇప్పటికే తన మనసులో ఉన్న కొన్ని ఆలోచనలను మ్యానిఫేస్టో రూపొందిస్తున్న బృందానికి చెప్పినట్లు తెలిసింది.

# అంతు చిక్కని భేటీ రహస్యం...

విజయవాడ, జూన్ 6, టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీలో పర్యటించడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. శనివారం రాత్రి బీజేపీ పెద్దలు అమిత్ షా, జేపీ నడ్డాలతో చంద్రబాబు సమావేశం అయ్యారు.: ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీలో బీజేపీ నేతలతో భేటీ అయ్యారు. శనివారం రాత్రి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 50 నిమిషాల పాటు పలు అంశాలపై చర్చించారు. 2018లో ఎన్డీయే కూటమి నుంచి బయటికొచ్చిన తర్వాత అమిత్‌షాతో చంద్రబాబు భేటీ అవ్వడం ఇదే తొలిసారి. త్వరలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్న సందర్భంలో చంద్రబాబు... బీజేపీ నేతలతో భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. టీడీపీ ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని నాని, రామ్మోహన్ నాయుడు, మాజీ ఎంపీ కంభంపాటి రామమోహనరావులతో కలిసి శనివారం సాయంత్రం ఢిల్లీకి వచ్చిన చంద్రబాబుకు ఎయిర్ పోర్టులో వైసీపీ ఎంపీ రఘురామకృష్ణరాజు స్వాగతం పలికారు. అనంతరం వీరంతా ఎంపీ గల్లా జయదేవ్ నివాసానికి చేరుకున్నారు. రాత్రి 8.55 గంటలకు చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నివాసానికి వచ్చారు. కొద్దిసేపటికే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అక్కడికి వచ్చారు. వీరు ముగ్గురు రాత్రి 9.49 గంటల వరకు వివిధ అంశాలపై చర్చించారు. ఏపీలో పొత్తులపై ఈ సమావేశంలో చర్చించారా? భవిష్యత్తులో కలిసి పనిచేయడంపై సమాలోచనలు చేశారా? అనే విషయం తెలియాల్సి ఉంది.తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో చంద్రబాబు ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలతో భేటీ అవ్వడంతో చర్చ మొదలైంది. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో మళ్లీ పాత మిత్రులను ఎన్డీయే కూటమిలోకి బీజేపీ ఆహ్వానిస్తుందని సమాచారం. అధికారంలో లేని చంద్రబాబు బీజేపీ పెద్దలను కలవడంపై రాజకీయ భేటీగా విశ్లేషకులు భావిస్తున్నారు. సీఎం జగన్ ఇటీవల ఢిల్లీ పర్యటనకు వచ్చారు. ఈ పర్యటనలో కేంద్రంలోని పెద్దలను కలిశారు. ఏపీకి సంబంధించిన నిధులు, విభజన సమస్యలు, అమరావతి, పోలవరం లాంటి అంశాలపై కేంద్ర మంత్రులతో సీఎం జగన్ చర్చించారు. అయితే ఇటీవల అమిత్ షా భేటీ అయిన సీఎం జగన్... టీడీపీని ఎన్డీయేలోకి ఆహ్వానించవద్దని, అవసరమైతే వైసీపీ ఎన్డీయే కూటమిలోకి చేరుతోందని హామీ ఇచ్చారని ప్రచారం జరిగింది. కానీ సీఎం జగన్ వెళ్లిన వారం వ్యవధిలోనే చంద్రబాబు ఢిల్లీ వెళ్లి బీజేపీ కీలక నేతలతో భేటీ అవ్వడంతో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.ఏపీలో బీజేపీ, జనసేన పొత్తు కొనసాగుతోంది. ఇటీవల ఢిల్లీ వెళ్లిన జనసేన అధినేత పవన్.... ఏపీలో పొత్తులపై బీజేపీ అధిష్ఠానంతో మాట్లాడారు. జనసేన, బీజేపీ కూటమిలోకి టీడీపీని ఆహ్వానిస్తే మరింత బలం చేకూరుతోందని అభిప్రాయపడ్డారు.

# ప్లాస్టిక్ కల కల..భూమాత విలవిల

జయశంకర్ భూపాలపల్లి ప్లాస్టిక్ నేడు కలకాల లాడుతూ..భూమాత విలవిలలాడుతూ..ఉందని "పరిసరాల పరిరక్షణ దినోత్సవం "సందర్భంగా పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్ నంద కందూరి ఆదేశాల మేరకు మండలంలోని జడ్పీహెచ్ఎస్ మొట్లపల్లి పాఠశాల ఎన్.సి.సి అధికారి రాజయ్య ఆధ్వర్యంలో ఎన్.సి.సి విద్యార్థులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు గ్రామంలోని వీధుల వెంట తిరుగుతూ ప్లాస్టిక్ ను వాడకూడదని.. ప్లాస్టిక్ వల్ల వచ్చే అనర్థాలకు సంబంధించిన ప్లేకార్డులను చేతభూని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ..మనిషి తన స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రకృతి ప్రసాదించిన వనరులను అవసరానికి మించి వాడుకుంటున్నారని, తన మేదో సంపత్తితో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని, ప్రపంచ వ్యాప్తంగా పలు ఎలక్ట్రానిక్ పరిశ్రమలను నెలకొల్పుతున్నారని, ఈ పరిశ్రమల వల్ల వెదజల్లే కాలుష్యంతో కోలుకోలేనంతగా వాతావరణం కలుషితమై "పీల్చే గాలి" "తాగే నీరు" "తినే ఆహారం" అన్ని కలుషితమవుతున్నాయని, దీనికి తోడు ప్రతి అవసరానికి "ప్లాస్టిక్ నే" వాడడం, దాని వ్యర్థాల వల్ల అది భూమిలో కలవడానికి ఎక్కువ సంవత్సరాలు పడుతుంది. కాబట్టి భూమి సారవంతతను కోల్పోతుందని, ఈ రకంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో సాధించిన పురోగతి కూడా ప్రకృతి కాలుష్యానికి కారణం అవుతుందని, కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్ లాంటి విష వాయువులు వాతావరణంలో పరిమితికి మించి చేరడం వల్ల క్రమంగా భూమండలం వేడెక్కుతుందని, తద్వారా 'అడవులు"

**దైవత్వానికి ఉండేది పరిశుభ్రమైన పరిసరాలే**
**ఎన్.సి.సి అధికారి గుండెల్లి రాజయ్య**

"జలవనరులు" తగ్గిపోతున్నాయన్నారు. దానికి తోడు అవసరానికి మించి ప్లాస్టిక్ వాడడం, వాటి వ్యర్ధాలను ఎక్కడ పడితే అక్కడే పారవేయడం వలన సమస్త ప్రాణ కోటికి అనగా జంతువులు, పక్షులు, మానవుని మనుగడకు అవసరమైన క్రిమి, కీటకాలతో పాటు మానవులు అనేక వ్యాధులకు గురి అవ్వడమే కాకుండా..మరణాలు కూడా సంభవిస్తున్నాయని, ఈ కాలుష్యం వల్ల నేడు మానవుని మనుగడే ప్రమాద స్థాయికి చేరిందన్నారు. ఈ విధంగా కలుషితం కావడం వల్ల భూతాపం పెరిగి భూగోళం అగ్ని గోళంగా మారుతుందని, ప్రకృతి వైపరీత్యాలు జరుగుతాయని, మరియు ప్రళయాలు సంభవిస్తాయని తెలియజేశారు. అందువల్ల ఎన్.సి.సి క్యాండేట్స్ గా పరిసరాల పరిరక్షణపై అవగాహన కలిగి ఉండి, ప్రజలలో అవగాహన కల్పించడం ప్లాస్టిక్ ను వాడకుండా ప్రత్యామ్నాయంగా జనపనార సంచులు, క్లాత్ సంచులు, కాగితపు సంచులు వాడడంతోపాటు ఎక్కువ మొత్తంలో చెట్లను నాటడం వాటిని పరిరక్షించడం భూమి మీద జీవించు జీవరాశులకు రక్షణ కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి నరసింహ స్వామి, గ్రామ సర్పంచ్ నరహరి పద్మ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ నరహరి కల్పన, ఉప సర్పంచ్ విష్ణు, వార్డ్ మెంబర్లు, ఉపాధ్యాయులు ఏ. సంపత్ కుమార్, బి. వీరయ్య, కే.రవీందర్, గ్రామ యువకులు మరియు ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ బ్లూ స్టార్.. గోల్డెన్ టెంపుల్ వద్ద భద్రత కట్టుదిట్టం



న్యూఢిల్లీ : సిక్కుల యాత్రా స్థలంగా ప్రసిద్ధిగాంచిన పంజాబ్ అమృత్‌సర్ లోని స్వర్ణ దేవాలయం వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. స్వర్ణ దేవాలయంపై 'ఆపరేషన్ బ్లూ స్టార్' పేరుతో జరిపిన సైనిక చర్యకు నేటికి 39 ఏళ్లు. ఈ సందర్భంగా అక్కడ భారీ భద్రతను ఏర్పాటు చేసినట్లు లా అండ్ ఆర్డర్ డీసీపీ పర్మీందర్ సింగ్ భండాల్ తెలిపారు. ఆపరేషన్ బ్లూస్టార్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నగరంలోని పలు ప్రాంతాల్లో భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు.మరోవైపు ఆపరేషన్ బ్లూస్టార్‌ని పురస్కరించుకుని రాడికల్ సిక్కు సంస్థ దాల్ ఖల్సా జూన్ 6న అమృత్ సర్ బంద్‌కు పిలుపునిచ్చింది. బంద్‌కు మద్దతు కోరుతూ వాలంటీర్లు కరపత్రాలు పంపిణీ చేశారు. ఇదే కాకుండా ఇటీవల స్వర్ణ దేవాలయం పరిసరాల్లో తరచూ పేలుళ్ల ఘటనలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పంజాబ్ అంతటా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అర్పిత్ శుక్లా పేర్కొన్నారు. కేంద్ర బలగాలను కూడా మోహరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని, పుకార్లు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్వర్ణ దేవాలయంపై 'ఆపరేషన్ బ్లూ స్టార్' పేరుతో జరిపిన సైనిక చర్యకు నేటికి 39 ఏళ్లు. గత కొన్నేళ్లుగా దేవాలయంపై దాడి జరిగిన రోజున కొంతమంది నినాదాలు చేయడం, ఘర్షణ జరగడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో సుమారు 4 దశాబ్దాలుగా స్వర్ణ మందిరం చుట్టుపక్కల పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ కాంప్లెక్స్‌లో దాగి ఉన్న ఉగ్రవాదులను బయటకు రప్పించేందుకు నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 1984లో సైనిక చర్యకు ఆదేశించారు. అయితే ఆపరేషన్ బ్లూ స్టార్ భారత దేశ చరిత్రలో ఒక రక్తసిక్త అధ్యాయంగా స్థిరపడిపోయింది. ఈ సైనిక చర్యలో సుమారు వందల మంది ప్రాణాలు కోల్పోయినట్లు నివేదికలు చెబుతున్నాయి.

# మత విద్వేష రాజకీయాలే బీజేపీ ఎజెండా : కమల్ నాథ్



భోపాల్ : మతం అనేది రాజకీయ ప్రచారాంశం కాదని మధ్యప్రదేశ్ మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత కమల్ నాథ్ అన్నారు. బీజేపీ మత విద్వేష రాజకీయాలకు పాల్పడుతూ ప్రజల మధ్య చిచ్చు రేపుతుందని దుయ్యబట్టారు. కాషాయ పార్టీ విద్వేష అజెండాకు తాము వ్యతిరేకమని పేర్కొన్నారు.రైతుల పంటలకు గిట్టుబాటు ధర లభించాలన్నదే తమ పార్టీ అజెండా అని ఆయన స్పష్టం చేశారు. ఎరువులు, విత్తనాల కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారని, వారి కష్టాలు, ఇబ్బందులు తొలగించాలనేది తమ పార్టీ అభిమతమని అన్నారు. కాషాయ పార్టీ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు.కర్నాటక తరహాలో మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కమల్ నాథ్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ 170కిపైగా స్థానాలు గెలుపొంది పాలనా పగ్గాలు చేపడుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల వ్యాఖ్యానించారు. కర్నాటకలో బీజేపీ ఓటమి ఆరంభం మాత్రమేనని వివిధ రాష్ట్రాల్లో తమ పార్టీ తిరిగి పాగా వేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక ఈ ఏడాది చివరిలో మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# మణిపూర్‌లో కాల్పులు.. బీఎస్ఎఫ్ జవాన్ మృతి



ఇంఫాల్ : మణిపూర్‌లోని సిరౌలో తిరుగుబాటుదారులు దారుణానికి పాల్పడ్డారు. బీఎస్ఎఫ్ జవాన్లు, అసోం రైఫిల్స్ సైన్యంపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక బీఎస్ఎఫ్ జవాను ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు అసోం రైఫిల్స్ సైనికులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ సైనికులను మంత్రిపుఖ్రీ ఆస్పత్రికి తరలించారు.ఈ సందర్భంగా ఇండియన్ ఆర్మీ ఒక ప్రకటన విడుదల చేసింది. సిరౌ ఏరియాలో తిరుగుబాటుదారుల కార్యక్రమాలను అణిచివేసేందుకు నిన్న రాత్రి అసోం రైఫిల్స్, బీఎస్ఎఫ్ జవాన్లు కలిసి చర్యలు చేపట్టారు. ఆ సమయంలో తిరుగుబాటుదారులు కాల్పులు జరపడంతో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఒక జవాను మృతి చెందాడని, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని పేర్కొన్నారు. తిరుగుబాటుదారుల ఆచూకీ కోసం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.సోమవారం కాంగ్‌చూప్ జిల్లాలో రెండు వర్గాలకు చెందిన కొంత మంది పరస్పరం కాల్పులు జరుపుకోవడంతో ముగ్గురు చనిపోయారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డవారు ఇంఫాల్ సర్కారీ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. కాక్చింగ్ జిల్లా సెరో ప్రాంతంలో మరో రెండు గ్రూపుల మధ్య కాల్పులు జరిగాయని, ఈ ఘటనలో నలుగురు గాయపడ్డారని పోలీసులు తెలిపారు.

# లక్ష రివార్డు ఉన్న నక్సల్ కమాండర్ అరెస్టు



సుక్మా: తలపై లక్ష రివార్డు ఉన్న ఓ నక్సల్ కమాండర్ ను చత్తీస్‌ఘడ్‌లో భద్రతా దళాలు అరెస్టు చేశాయి. సుక్మా జిల్లాలో ఆ అరెస్టు జరిగింది. అతని వద్ద నుంచి టిఫిన్ బాంబు, నాలుగు డిటోనేటర్లు, నాలుగు జెలటిన్ రాడ్లను స్వాధీనం చేసుకున్నారు. చత్తీస్‌ఘడ్ పోలీసులు, కోబ్రా, సీఆర్పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. అరెస్టు చేసిన నక్సలైట్‌ను సోది దివా అలియాస్ సునిల్‌గా గుర్తించారు. సుర్పన్‌గుడ ఆర్పీసీ ప్రాంతంలో ప్లాటూన్ కమాండర్‌గా దివా పనిచేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.అనేక నేరాల్లో ఆ నక్సలైట్ పాత్ర ఉన్నట్లు అధికారులు చెప్పారు. ఐఈడీ పేలుళ్లు, మర్డర్లు, భద్రతా దళాలపై దాడులు, ఎన్‌కౌంటర్లు, సర్పంచుల హత్య లాంటి కేసుల్లో అతనున్నాడు.

# ఫేక్ జాబ్ ఆఫర్‌తో రూ. 13 లక్షలకు స్కెచ్

న్యూఢిల్లీ : ఆన్‌లైన్ అడ్డాగా సైబర్ నేరగాళ్లు చెలరేగుతూనే ఉన్నారు. పార్ట్‌టైం జాబ్ ఆఫర్లు, వర్క్ ఫ్రం హోం పేరుతో అమాయకుల నుంచి అందినకాడికి కొట్టేస్తున్నారు. తమిళనాడులోని కోయంబత్తూర్‌లో ఓ వ్యక్తిని నకిలీ జాబ్ ఆఫర్‌తో రూ. 13 లక్షలకు మోసం చేశారు. సింగనల్లూర్‌కు సమీపంలోని ఉప్పిలిపాళ్యానికి చెందిన 22 ఏండ్ల డొమినిక్ సవియో చెట్టియార్‌ను సైబర్ నేరగాళ్లు నిండా ముంచారు.వాట్సాప్ ద్వారా చెట్టియార్‌కు పరిచయమైన స్కామర్ ఆన్‌లైన్ టాస్క్‌ల ద్వారా అదనపు ఆదాయం ఆర్జించవచ్చని మే 9న మెసేజ్ చేశాడు. ఆపై టాస్క్‌లను పూర్తి చేయడంతో కొద్దిపాటి రిటన్స్ వచ్చాయని, దీంతో అధిక రిటన్స్ వస్తాయని ఆశ చూపి పెద్దమొత్తంలో ఇన్వెస్ట్ చేయాలని స్కామర్లు మభ్యపెట్టారు. వారి మాటలు నమ్మిన బాధితుడు పలు లావాదేవీల్లో రూ. 12.98 లక్షలను వివిధ ఖాతాల్లోకి బదలాయించాడు.డబ్బు మొత్తం అందగానే నిందితుడు అన్ని కాంటాక్టులను బ్లాక్ చేయడంతో మోసపోయానని గుర్తించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద నెంబర్ల నుంచి వచ్చే కాల్స్‌కు స్పందించవద్దని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఒడిశా రైలు ప్రమాద ఘటన.. ఇంకా 101 మృతదేహాలను గుర్తించాల్సి ఉంది




ఒడిశా లోని బాలాసోర్ లో ఘోర రైలు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. శుక్రవారం మూడు రైళ్లు ప్రమాదానికి గురయ్యాయి. ఈ దుర్ఘటనలో 288 మంది ప్రాణాలు కోల్పోగా.. దాదాపు వెయ్యి మందికిపైగా గాయపడ్డారు. అయితే, ప్రమాదం జరిగి మూడు రోజులు గడిచిపోయింది. ఇంకా 101 మృతదేహాలను గుర్తించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఒడిశాలోని వివిధ ఆసుపత్రుల్లో ఇంకా 200 మందికిపైగా చికిత్స పొందుతున్నట్లు తూర్పు మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్ రింకేశ్ రాయ్ తెలిపారు.'ఈ ఘోర రైలు ప్రమాదంలో 1,100 మంది గాయపడ్డారు. వారిలో 900 మంది డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ ఆసుపత్రుల్లో సుమారు 200 మంది చికిత్స పొందుతున్నారు. ప్రమాదంలో మరణించిన 288 మందిలో 101 మృతదేహాలను గుర్తించాల్సి ఉంది' అని ఆయన తెలిపారు.మరోవైపు బాలాసోర్ జిల్లాలో ఉన్న బహనగా బజార్ స్టేషన్‌లో మూడు రైళ్లు ఢీకొన్న ఘటనపై సీబీఐ(అఃఎ) విచారణ మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలో ఇవాళ ఉదయం సీబీఐ అధికారులు ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకుని విచారణ మొదలు పెట్టారు.

# ఒడిశా రైలు ప్రమాదంపై దర్యాప్తు మొదలుపెట్టిన సీబీఐ

బాలాసోర్: ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో ఉన్న బహనగా బజార్ స్టేషన్‌లో మూడు రైళ్లు ఢీకొన్న ఘటనపై ఇవాళ సీబీఐవిచారణ మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలో ఇవాళ ఉదయం సీబీఐ అధికారులు ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకున్నారు. యాక్సిడెంట్ సైట్‌కు చేరుకున్న సీబీఐ ఆఫీసర్లు.. ఇంక్వైరీ మొదలుపెట్టినట్లు ఖుర్దా డీఆర్ఎం రింకేశ్ రాయ్ తెలిపారు.బహనగా స్టేషన్‌లో జరిగిన ప్రమాదంపై ఖుర్దా డివిజనల్ రైల్వే మేనేజర్ మాట్లాడుతూ.. ఈ ప్రమాదం వెనుక ఏదో కుట్ర ఉన్నట్లు ఆయన తెలిపారు. సిగ్నల్‌ను ట్యాంపర్ చేసి ఉంటారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. మెయిన్ లైన్‌లో గ్రీన్ సిగ్నల్ ఉందని, అన్ని సక్రమంగా ఉంటేనే గ్రీన్ సిగ్నల్ వస్తుందని, ఒకవేళ ఏదైనా సమస్య ఉంటే గ్రీన్ సిగ్నల్ రాదు అని ఆయన అన్నారు. తమ వద్ద ఉన్న డేటా లాగర్ ప్రకారం గ్రీన్ సిగ్నల్ బటన్ నొక్కినట్లే ఉందని తెలిపారు. అయితే ఎవరైనా ఫిజికల్‌గా ట్యాంపర్ చేస్తే తప్ప ఆ సిగ్నల్ మారదన్నారు.సీబీఐ విచారణకు ఆదేశించడంతో .. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన చెందుతున్నట్లు బెంగాల్ బీజేపీ నేత సువేందు అధికారి ఆరోపించారు. రైలు పట్టాలు తప్పిన అంశంపై ఇద్దరు రైల్వే అధికారులు జరిపిన సంభాషణకు చెందిన ఆడియో రికార్డును తృణమూల్ కాంగ్రెస్ నేతలు ఎలా లీక్ చేశారని ఆయన ప్రశ్నించారు. రైల్వే ఆఫీసర్ల ఆడియోను సోషల్ మీడియాలో టీఎంసీ లీక్ చేసిందని, ఇది ఎలా సాధ్యం అవుతుందని, కోల్‌కతాకు చెందిన పోలీసులే ఆ ఆడియోను రికార్డు చేసి ఉంటారని ఆయన ఆరోపించారు.




# 11 కోట్ల విలువైన ఎల్ఎస్‌డీ స్వాధీనం.. భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు



న్యూఢిల్లీ: భారీ డ్రగ్ రాకెట్‌ను ఎన్సీబీ పోలీసులు గుట్టు రట్టు చేశారు. గత రెండు దశాబ్ధాల కాలంలో ఇదే అతిపెద్ద రాకెట్‌గా భావిస్తున్నారు. డార్క్ నెట్, క్రిప్టోల ద్వారా జరుగుతున్న ఎల్ఎస్‌డీ డ్రగ్స్(సరఫరాను పోలీసులు ఛేధించారు. ఈ కేసులో ఇప్పటికే ఆరుగుర్ని అరెస్టు చేశారు. దాదాపు 15 వేల డ్రగ్స్ ప్యాకేజీలను స్వాధీనం చేసుకున్నారు. ఎల్ఎస్‌డీని లైసెర్జిక్ యాసిడ్ డైథిలమైడ్ అంటారు. ఇదో సింథటిక్ డ్రగ్. ఇది చాలా ప్రమాదకరమైంది. ఇంత భారీ స్థాయిలో ఎల్ఎస్‌డీని స్వాధీనం చేసుకోవడం గత రెండు దశాబ్ధాల్లో ఇదే మొదటిసారి అని ఎన్సీబీ డిప్యూటీ డీజీ జ్ఞానేశ్వర్ సింగ్ తెలిపారు.డ్రగ్స్ సిండికేట్ గురించి పోలీసులు వివరించారు.

ఇన్‌స్టాగ్రామ్ ద్వారా డ్రగ్స్ ఎర వేస్తారు. ఎవరైతే ఆసక్తి చూపుతారో.. వాళ్లను విక్కర్ మీ అనే ప్రైవేటు మెసేజింగ్ యాప్‌లోకి ఆహ్వానిస్తారు. అక్కడ డీల్ జరుగుతుంది. క్రిప్టోల ద్వారా ఎల్ఎస్‌డీ కోసం పేమెంట్ నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆ డ్రగ్స్‌ను నెదర్లాండ్స్ లేదా పోలాండ్ నుంచి దిగుమతి చేస్తారు. తాజాగా సీజ్ చేసిన ఎల్ఎస్‌డీ డ్రగ్స్ మార్కెట్ విలువు 11 కోట్లు ఉంటుంది.

# మీరు ఎక్కువగా ఉపయోగించే ఈ పదార్థం రక్తపోటును తగ్గిస్తుంది, కానీ జీవితానికి అపాయం కలిగిస్తుంది..!




త్రిఫల చాలా కాలంగా ప్రాచీన ఆయుర్వేద సంస్కృతిలో ఒక భాగం మరియు ఆరోగ్యం మరియు శ్రేయస్సును ప్రోత్సహించే ఔషధం. లెక్కలేనన్ని ఆరోగ్య సమస్యల జాబితా నుండి ఉపశమనం కలిగించడానికి ఇది సహాయకరంగా ఉంటుందని చెబుతారు. త్రిఫాలాను మూడు పండ్ల మిశ్రమం నుండి తయారు చేస్తారు: అమ్లాకి (ఎంబిలికా అఫిసినాలిస్), బిబిటాకి (టెర్మినీయా బెల్రికా), మరియు హరిదాకి (టెర్మినియా సెబులా). బతిటవ వటటవఇబిబ ఇది చాలా ఆరోగ్య సమస్యలను సరిచేయడానికి సహాయపడుతుంది. అయితే, సిఫారసు చేయబడిన త్రిఫాల కన్నా ఎక్కువ తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రమాదాలు సంభవిస్తాయి. ఈ వ్యాసంలో త్రిఫలం దుష్ప్రభావాల గురించి తెలుసుకోండి. జీర్ణ సమస్యలకు కారణమవుతుంది జీర్ణ సమస్యలకు కారణమవుతుంది త్రిఫాల తేలికపాటి భేదిమందు. ఇది అపానవాయువు, విరేచనాలు, తిమ్మిరి, కడుపు నొప్పి మరియు అనేక ఇతర జీర్ణశయాంతర ప్రభావాలను కూడా కలిగిస్తుంది. మీరు ఏ రకమైన త్రిఫాల తీసుకుంటున్నారో దాన్ని బట్టి, లక్షణాలు తేలికపాటి నుండి తీవ్రమైన వరకు ఉంటాయి. మీరు ఈ సమస్యలను గమనించినట్లయితే, మీ మోతాదును తగ్గించడం లేదా కొన్ని రోజులు త్రిఫాల తీసుకోవడం మానేయడం మంచిది. గర్భధారణలో సమస్యలను కలిగిస్తుంది గర్భధారణలో సమస్యలను కలిగిస్తుంది త్రిఫల ఉత్పత్తులలో ఒకటైన హరిదాకి గర్భిణీ స్త్రీలలో గర్భస్రావం కావడానికి కారణమని భావిస్తారు. ఇది గర్భిణీ స్త్రీలలో అనేక ప్రతికూల ప్రభావాలతో సంబంధం కలిగి ఉంటుంది. అయితే, త్రిఫలాల మధ్య సంబంధాన్ని మరియు గర్భిణీ స్త్రీలపై దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి మరింత పరిశోధన అవసరం. ఔషధాలతో సంభాషించవచ్చు ఔషధాలతో సంభాషించవచ్చు ట్రిఫోలా సైటోక్రోమ్ బి 450 అనే ముఖ్యమైన కాలేయ ఎంజైమ్ సరైన పనితీరుతో సమస్యలను కలిగిస్తుంది. ఇది మందుల సరైన జీవక్రియతో సమస్యలను కలిగిస్తుంది మరియు త్రిఫాలా మీరు తీసుకుంటున్న ప్రామాణిక మందులతో సంకర్షణ చెందుతుంది. ఇది అల్లోపతి మందులకు మాత్రమే కాదు. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, త్రిఫాల ఒక భాగం యాంటిడిప్రెసెంట్స్‌తో ముడిపడి ఉంది, ఇది నిద్ర విధానాలకు మరియు మానసిక స్థితికి ఆటంకం కలిగిస్తుంది. రక్తపోటును ఎక్కువగా తగ్గించగలదు రక్తపోటును ఎక్కువగా తగ్గించగలదు త్రిఫాల యాంటీ డయాబెటిక్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. అయినప్పటికీ, ఇప్పటికే డయాబెటిస్ కోసం మందులు తీసుకుంటున్న వారు అధిక త్రిఫాల తీసుకుంటే వారి రక్తపోటును ప్రమాదకరమైన తక్కువ స్థాయికి తగ్గించవచ్చు. త్రిఫాలాలోని సార్బిటాల్ మరియు మెంతోల్ స్థాయిలు ఈ ప్రభావానికి ప్రధాన కారణాలు. ఇప్పటికే తక్కువ రక్తపోటు ఉన్నవారు త్రిఫల తినకుండా ఉండటానికి ప్రయత్నించాలి. మానవ శరీరంపై త్రిఫలం యొక్క దీర్ఘకాలిక ప్రభావంపై దృష్టి సారించే తదుపరి అధ్యయనాలు దాని ప్రభావాలను బాగా అర్థం చేసుకోవడానికి సహాయపడతాయి. ఎలా ఉపయోగించాలి? ?10,000 వేల కోట్ల జాక్‌పాట్‌కి పేరొందిన అమెరికన్ లాటరీ ఇండియాకి వచ్చింది 10 రోజుల్లో సహజ జుట్టు పెరుగుదల! కేరళ ఆయుర్వేద హేరాయిల్ ప్రయత్నిచండి. అతను బరువు తగ్గే ట్రెండింగ్ ఉత్పత్తిని వాడాడు - నిజంగా పనిచేస్తుంది ఎలా ఉపయోగించాలి? త్రిఫాలం యొక్క ఖచ్చితమైన పరిమాణంపై తగినంత శాస్త్రీయ సమాచారం లేదా పరిశోధనలు లేవు. కానీ కొన్ని వర్గాలు ఒక వ్యక్తి 500 గ్రాముల నుండి 1 గ్రాముల త్రిఫాల మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నాయి. త్రిఫాల అనేక ఆరోగ్య సమస్యలను తగ్గిస్తున్నప్పటికీ, ఎక్కువగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని గుర్తుంచుకోవాలి. నివారించాలి నివారించాలి గర్భధారణ సమయంలో మరియు తల్లి పాలివ్వడంలో త్రిఫాలాను పూర్తిగా నివారించాలి.

# మొటిమలను నయం చేయడానికి కొబ్బరి నూనె వేయడం సరైనదేనా?




కొబ్బరి నూనె సాధారణంగా అన్ని చర్మ సమస్యలకు ఉత్తమ ఔషధంగా చెప్పవచ్చు. జుట్టుకు కూడా ఉత్తమ కవచం. కొబ్బరి నూనెను అందం ఉత్పత్తుల రాణి అని పిలుస్తారు. అయితే, మొటిమలు చాలా జిడ్డుగల జిగురు వల్ల కలుగుతాయి. కాబట్టి కొబ్బరి నూనె మొటిమలకు ఉపయోగించవచ్చా? 1. ప్రత్యామ్నాయం 1. ప్రత్యామ్నాయం కొంతమంది మొటిమలకు చికిత్స చేయడానికి కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు సమతుల్య సహజ మాయిశ్చరైజర్ వాస్తవానికి వారి బ్రేక్అవుట్ను మరింత దిగజారుస్తుందని మరికొందరు అంటున్నారు. కొబ్బరి నూనే "కొబ్బరి నూనెలోని కొవ్వు ఆమ్లాలు మొటిమల అభివృద్ధిలో పాల్గొన్న బాక్టీరిసైడ్ మొటిమలకు (పి. గోన్స్) వ్యతిరేకంగా యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీమైక్రోబయాల్ చర్యను కలిగి ఉన్నాయని తేలింది" అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, కొబ్బరి నూనెలోని లారిక్ ఆమ్లం మొటిమలతో సహా చాలా బ్యాక్టీరియాను ఎదుర్కోగలదు. 2. చర్మ సమస్య 2. చర్మ సమస్య కొబ్బరి నూనె చర్మాన్ని మృదువుగా చేస్తుంది. మొటిమలకు చికిత్స చేయడానికి ఇది చాలా ముఖ్యం. ఇది ప్రతి-స్పష్టమైనదిగా అనిపించవచ్చు. కానీ మొటిమల చికిత్సలో ఉపయోగించే ఇతర చికిత్సలు కూడా మొటిమలను ఎండిపోతాయి మరియు తొక్కను కలిగించే జిడ్డుగల చర్మాన్ని చురుకుగా తొలగిస్తాయి. 3. పొడి చర్మం 3. పొడి చర్మం చర్మ పొర సమగ్రతను కాపాడుకోవడం మొటిమలకు చికిత్స చేయడమే కాకుండా మూత్రపిండాల గాయాలను తగ్గించడంలో సహాయపడుతుంది. పొడి చర్మం ఉన్న ఎవరైనా నయం కావడానికి చాలా సమయం పడుతుంది, దానిపై మొటిమలు ఉంటే అది మచ్చగా మారుతుంది. రెటినోల్స్, ఆల్ఫా మరియు బీటా హైడ్రాక్సీ ఆమ్లాలు మరియు బెంజోల్ పెరాక్సైడ్, మంచి సాకే చర్మం వంటి మొటిమల నిరోధక ఉత్పత్తులను తట్టుకుంటుంది. 4. మరొక వైపు 4. మరొక వైపు అయినప్పటికీ, కొబ్బరి నూనె సహజంగా మొటిమలను ప్రతిఘటించినందున అది మొటిమలను క్షణంలో నయం చేస్తుందని కాదు. వాస్తవానికి, మొటిమలు, మచ్చలు అనేది చిత్రంలోని ఒక చిన్న భాగం లాంటిది. 5. ఫలితాలు 5. ఫలితాలు మనమే చేయగల కొన్ని విచిత్రమైన అందం చికిత్సలు ఇక్కడ ఉన్నాయి. కొబ్బరి నూనెలో యాంటీమైక్రోబయల్, హైడ్రేటింగ్ మరియు ఓదార్పు లక్షణాలు ఉన్నాయి. కొబ్బరి నూనె అలంకరణను తొలగించడానికి మరియు ముఖాన్ని శుభ్రపరచడానికి ఉపయోగిస్తారు. పోషకాహారం చర్మంలోని రంధ్రాల నుండి వ్యర్థాలను తొలగిస్తుంది.



# గర్భిణీ స్త్రీలు శీతాకాలంలో తమను తాము రక్షించుకోవడానికి ఇవి అనుసరించాలి?!



గర్భం అనేది మహిళలకు చాలా సవాలు సమయం. అన్ని కాలాల(బు?తువుల) కంటే, శీతాకాలం మరింత సవాలుగా ఉంటుంది. సాధారణంగా శీతాకాలంలో ప్రతి ఒక్కరూ జలుబు, జ్వరం మరియు దగ్గు వంటి వివిధ సమస్యలతో ఇబ్బంది పడవచ్చు. గర్భిణీ స్త్రీలు చాలా జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వారు శారీరకంగా చాలా బలహీనంగా భావిస్తారు. ముఖ్యంగా, గర్భధారణ సమయంలో నొప్పి పెరుగుతుంది. ఇంతకన్నా ఘోరం ఏమిటంటే, ఈ కాలంలో మీరు మందులు తీసుకోలేరు. అందువల్ల, మీరు ఇన్ఫెక్షన్లను నివారించాలనుకుంటే, మీరు రోగనిరోధక శక్తిని కలిగి ఉన్న ఆహారాన్ని ఎంచుకోవాలి మరియు తినాలి. శీతాకాలంలో గర్భిణీ స్త్రీలు అవసరమైన పోషకాలను తీసుకోవడం ద్వారా తమను మరియు బిడ్డను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాగే, చల్లటి గాలి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి సరైన రకమైన దుస్తులను ఎంచుకోండి మరియు పొడి చర్మం నివారించడానికి పుష్కలంగా నీరు త్రాగాలి. శీతాకాలంలో గర్భిణీ స్త్రీలు తమను మరియు వారి పుట్టబోయే బిడ్డను జాగ్రత్తగా చూసుకోవడానికి ఇక్కడ కొన్ని నిపుణుల చిట్కాలు ఉన్నాయి ... క్రీములు మరియు లోషన్లను తరచుగా వర్తించండి క్రీములు మరియు లోషన్లను తరచుగా వర్తించండి శీతాకాలంలో వీచే పొడి శీతాకాలపు గాలి మీ చర్మంపై సహజ తేమ మరియు జిడ్డుగల సంసంజనాలను తొలగిస్తుంది. అలాగే, మీ ఉదరం విస్తరించినప్పుడు, చర్మం విస్తరిస్తుంది. పొడి చర్మం సాగదీసినప్పుడు బాధాకరంగా ఉంటుంది. అందువల్ల, మీ చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి క్రీములు, లోషన్లు మరియు నూనెలను తరచుగా వాడటం మంచిది. చాలా పండ్లు తినండి చాలా పండ్లు తినండి మీ ఆహారంలో ఎక్కువ పండ్లను చేర్చడం ద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయవచ్చు. గూస్బెర్రీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన రోగనిరోధక శక్తిని నిర్మించడంలో ఇది బాగా సహాయపడుతుంది. గూస్బెర్రీ జ్యూస్ తాగడం వల్ల వికారం, వాంతులు, మలబద్ధకం మరియు ఇతర గర్భ లక్షణాలను తగ్గించవచ్చు. బచ్చలికూర, మెంతులు, ఉల్లిపాయ వంటి కాలానుగుణ కూరగాయలు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నీరు పుష్కలంగా త్రాగాలి నీరు పుష్కలంగా త్రాగాలి చల్లని వాతావరణం ప్రతి ఒక్కరూ నీరు త్రాగడానికి మరచిపోయేలా చేస్తుంది. ఇది మంచిది కాదు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు. గర్భధారణ సమయంలో సంభవించే డీహైడ్రేషన్, అమ్నియోటిక్ ద్రవం తక్కువ స్థాయిలో ఉంటుంది. కాబట్టి గర్భస్రావం అయ్యే అవకాశం ఉంది. అదనంగా, ఇది తల్లి పాలు ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. శీతాకాలంలో వీచే పొడి గాలి శరీరానికి అదనపు నీరు అవసరం. దీన్ని సరిచేయడానికి పుష్కలంగా నీరు త్రాగాలి. మీరు పండ్ల రసాలు, రసాలు మొదలైనవి తీసుకోవచ్చు. ఫ్లూ వ్యాక్సిన్ పొందండి ఫ్లూ వ్యాక్సిన్ పొందండి ఫ్లూ వ్యాక్సిన్‌తో గర్భం పొందడం మిమ్మల్ని మరియు మీ బిడ్డను ఫ్లూ నుండి కాపాడుతుంది. హిందూ వ్యాక్సిన్ పుట్టిన ఆరు నెలల వరకు మీ బిడ్డను ఫ్లూ నుండి కాపాడుతుందని నిపుణులు అంటున్నారు. అదనంగా, టీకా మహిళల్లో జ్వరాలతో సంబంధం ఉన్న తీవ్రమైన శ్వాసకోశ సంక్రమణ ప్రమాదాన్ని తగ్గిస్తుందని తేలింది. చింతించకండి. గర్భిణీ స్త్రీలకు మరియు వారి పుట్టబోయే బిడ్డలకు ఫ్లూ వ్యాక్సిన్ సురక్షితం అని యు.ఎస్. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది. జుట్టు చికిత్సకు దూరంగా ఉండాలి ?10,000 వేల కోట్ల జాక్‌పాట్‌కి పేరొందిన అమెరికన్ లాటరీ ఇండియాకి వచ్చింది జిమ్/డైట్ లేకుండా 4 వారాల్లోబరువు/శరీర కొవ్వును తగ్గే సరైన మార్గం! . చివతిణష్త్రబి ఒనీబబ ఈ హెయిర్ ఆయిల్‌తో ఏ వయస్సులోనైనా జుట్టును పెంచుకోండి! ఊజీతితీ ాతిశ్రీ జుట్టు చికిత్సకు



దూరంగా ఉండాలి గర్భధారణ సమయంలో స్త్రీలు జుట్టు సంబంధిత కాస్మెటిక్ కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలి, ఎందుకంటే జుట్టు సంరక్షణ ఉత్పత్తులలోని రసాయనాలు గర్భంలో అభివృద్ధి చెందుతున్న శిశువుకు హానికరం. జుట్టును నితారుగా లేదా రంగు వేయడం వంటి జుట్టు చికిత్సలను నివారించడం మంచిది. జుట్టు రంగులలో సీసం ఉండవచ్చు. ఇది చాలా ప్రమాదకరమైన పాయిజన్. ఈ టాక్సిన్ పిండం అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది లేదా గర్భస్రావం చెందుతుంది. పాదాలను వెచ్చగా ఉంచండి పాదాలను వెచ్చగా ఉంచండి శీతాకాలంలో తరచుగా బయటకు వెళ్లడం ప్లీహము (చర్మంలోని చిన్న రక్త నాళాలలో బాధాకరమైన వాపు) వంటి చెడు ప్రభావాలను కలిగిస్తుంది. ఇది చేతులు మరియు కాళ్ళపై దురద, ఎరుపు, వాపు లేదా బొబ్బలు కలిగిస్తుంది. ఈ సమస్యలను నివారించడానికి, పాదాలను బాగా కప్పి, వెచ్చగా మరియు సురక్షితంగా ఉంచాలి. బహుశా, మీరు ఇప్పటికే సిఫిలిస్తో బాధపడుతుంటే, మీరు మీ పాదాలను గోరువెచ్చని నీటిలో కొద్దిసేపు నానబెట్టవచ్చు. ఇది నొప్పిని తగ్గిస్తుంది మరియు అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. వీలైనంతవరకు బయటకు వెళ్లడం మానుకోండి వీలైనంతవరకు బయటకు వెళ్లడం మానుకోండి గర్భం అంటే మీ శరీరం మరింత సున్నితంగా మారుతుంది మరియు వ్యాధులకు త్వరగా గురైయ్యేలా చేస్తుంది. అందువల్ల, చెడు వాతావరణం మరియు సూక్ష్మక్రిములకు గురికాకుండా ఉండటానికి వీలైనంత వరకు ఇంటిలోనే ఉండటం మంచిది. అలాగే, సూక్ష్మక్రిములను నివారించడానికి మరియు మీ బిడ్డకు విరేచనాలు రాకుండా కాపాడటానికి మీ చేతులను తరచుగా కడుక్కోవాలని నిర్ధారించుకోండి.



# మీ పిల్లలు తరచూ మూత్ర విసర్జన చేస్తున్నారా? అయితే ఇది చదవండి

నేషనల్ చిల్డ్రన్స్ కంటిన్యూటీ సొసైటీ ప్రకారం, 5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు రోజుకు 8 లేదా అంతకంటే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తారు. ఇది ఏ సమస్య కాకపోయినా, దీన్ని సరిగ్గా చూసుకోవడం చాలా ముఖ్యం. రోజుకు 8 సార్లు కంటే ఎక్కువ మూత్ర విసర్జన చేసే పిల్లలకు కూడా ఈ క్రింది సమస్యలు ఉండవచ్చని హెచ్చరిస్తున్నారు. మూత్ర ఆపుకొనలేని సాధారణ లక్షణాలు మూత్ర ఆపుకొనలేని సాధారణ లక్షణాలు 5 సంవత్సరాల మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలలో తరచుగా మూత్రవిసర్జన అలవాట్లు జరుగుతాయి నొప్పిలేని మూత్రవిసర్జన మూత్ర మార్గము అంటువ్యాధులు ఉండవు మూత్రవిసర్జనను అణచివేయగలదు తక్కువ మూత్రవిసర్జన ఒక రోజు ఎక్కువ నీరు తాగడం లేదు మేల్కొనే సమయంలో లేదా రాత్రి సమయంలో మూత్రవిసర్జన హెర్నియాలో ఎటువంటి మార్పు లేదు 5-10 నిమిషాల వ్యవధిలో రోజువారీ మూత్రవిసర్జన. రోజుకు 40 సార్లు మూత్ర విసర్జన చేయండి, అంటే గంటకు 3-4 సార్లు వైద్య సలహా వైద్య సలహా మీ బిడ్డకు ఈ క్రింది లక్షణాలు ఏమైనా ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది: మూత్రవిసర్జన సమయంలో చికాకు లేదా నొప్పి సంభవిస్తే పగటిపూట కూడా మీకు తెలియకుండా మూత్ర విసర్జన చేస్తే పిల్లలు రోజుకు ఒకటి కంటే ఎక్కువ నీరు తాగితే, మీరు మీ పిల్లల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి. డయాబెటిన్: డయాబెటిన్: మీ పిల్లలకు డయాబెటిన్ ఉంటే తరచుగా మూత్రవిసర్జన జరుగుతుంది. తరచుగా దాహం మరియు నీరు పుష్కలంగా త్రాగాలి. బరువు తగ్గడం తరువాత అలసట మరియు స్థిరమైన అలసట ఉంటుంది. రక్తంలో అధిక గ్లూకోజ్ కీటోన్స్ వల్ల వస్తుంది, ఇవి మూత్రంలో విసర్జించబడతాయి. వైద్య పరీక్ష ద్వారా దీనిని గుర్తించవచ్చు. మూత్రాశయం వాక్యూమింగ్: మూత్రాశయం వాక్యూమింగ్: పిల్లలు సాధారణంగా ఆటకు ముందు మూత్ర విసర్జన




చేయడం మర్చిపోతారు. లేదా వారు అరగంట ఆడటం మానేసి తర్వాత ఆడటం ప్రారంభిస్తారు. ఇది తప్పు. పూర్తిగా మూత్ర విసర్జన సాధన చేయండి. ప్రతి 2-3 గంటలకు ఒకసారి మూత్ర విసర్జన చేయమని వారిని ప్రోత్సహించండి. పాలినిటిస్ లేదా వోల్వోవాగినిటిస్ - పాలినిటిస్ లేదా వోల్వోవాగినిటిస్ - పాలీన్యూరిటిస్ పురుషాంగం వాపు మరియు వాల్వోవాగినిటిస్ పురుషాంగం వాపు. మీ పిల్లలకి ఇలాంటి మంట లక్షణాలు ఉంటే, వారు ఎక్కువగా మూత్ర విసర్జన చేస్తారు. స్నానం చేసిన తర్వాత జననేంద్రియాలను సరిగ్గా తుడిచివేయడం ఈ రకమైన సమస్యను కలిగిస్తుంది. పొల్లాగిరియా (పాలియురియా) - వి1.6 బిలియన్ జూ లాటరీ భారతీయులకు నచ్చి లక్షల మంది ఆన్లైన్లో కొంటున్నారు ఒనీబిబినీ ాఎతిశ్రీవ ఫ్యాట్ బర్నర్: దీన్ని 14 రాత్రులు తినండి మరియు 5 కిలోల వరకు తగ్గండి! చివతిణష్త్రబి ఒనీబబ సహజసిద్ధమైన హెయిర్ గ్రోత్! ఈ ఆయుర్వేద నూనెను వాడి చూడండి ఊజీతితీ ాతిశ్రీ పొల్లాగిరియా (పాలియురియా) - దీనికి ఖచ్చితమైన కారణం తెలియదు. అయితే ఇది పిల్లలు ఎక్కువగా మూత్ర విసర్జన చేస్తారు. 4-6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు రోజుకు 30-40 సార్లు మూత్ర విసర్జన చేస్తారు. దీనికి ఇతర సంకేతాలు ఉండవు. డిప్రెషన్ ఒక కారకంగా భావిస్తారు. మూత్ర పరీక్షలు కూడా సాధారణమే. చికిత్స లేకుండా రెండు వారాలు లేదా ఒక నెలలో ఇది మెరుగుపడుతుంది. మూత్ర మార్గము అంటువ్యాధులు మూత్ర మార్గము అంటువ్యాధులు మూత్ర మార్గము ఇన్ఫెక్షన్ తరచుగా మూత్రవిసర్జనకు కారణమవుతుంది. లక్షణాలు: నొప్పి లేదా చికాకుతో మూత్రవిసర్జన, మూత్ర విసర్జన చేయవలసిన ఆవశ్యకత, వెన్నునొప్పి, నురుగు మూత్రం, నెత్తుటి మూత్రం, వికారం మరియు జ్వరం. మూత్ర నాళంలో బ్యాక్టీరియా సంక్రమణ ఉన్నట్లు చూపించడానికి కిడ్నీ పరీక్ష సహాయపడుతుంది. మీరు యాంటీబయాటిక్స్ తీసుకుంటే ఈ ఇన్ఫెక్షన్ నుండి బయటపడవచ్చు. మధుమేహం మధుమేహం కొన్నిసార్లు ఈ తరచుగా మూత్రవిసర్జన అలవాటు పిల్లలలో మరియు డయాబెటిస్‌లో తక్కువ యాంటీ-మూత్రవిసర్జన హార్మోన్ స్రావాన్ని సూచిస్తుంది. శరీరంలో స్రవించే యాంటీ మూత్రవిసర్జన హార్మోన్‌తో పాటు మూత్రపిండాలు సరిగా పనిచేయడం లేదని సూచిస్తుంది. ఈ హార్మోన్ స్థాయిని బట్టి మూత్రపిండాలు శరీరం నుండి నీటిని పీల్చుకోగలవు. ఈ హార్మోన్ సరిగా స్రవించకపోతే కిడ్నీ తన పనిని సక్రమంగా చేయడం జరగదు. ఇది తరచుగా మూత్రవిసర్జనకు దారితీస్తుంది. చికిత్సలు చికిత్సలు యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు - ఇది పిల్లలలో సాధారణ ఇన్ఫెక్షన్. యాంటీబయాటిక్స్ తీసుకుంటే పరిష్కారం సరిపోతుంది. డయాబెటిస్ - ఇది ఆహారం మరియు జీవనశైలి వల్ల వస్తుంది. పిల్లలు వారి రక్తంలో చక్కెర స్థాయిలను తరచుగా పర్యవేక్షించాలి. మందులు మరియు ఇన్సులిన్ ఇంజెక్షన్లు దీనిని నియంత్రిస్తాయి. పాలీన్యూరిటిస్ లేదా వాల్వోవాగినిటిస్ - పిల్లలు వారి జననాంగాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఈ సమస్యను నివారించవచ్చు. మానసిక ఒత్తిడి మానసిక ఒత్తిడి ఒత్తిడి కారణంగా తరచుగా మూత్రవిసర్జన కూడా జరుగుతుంది.

# ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్.. షెడ్యూల్, ప్రైజ్‌మనీ...?




టెస్టు క్రికెట్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మక టోర్నీ ఏదైనా ఉందంటే అది ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ (చిఅ). ఒకరకంగా చెప్పాలంటే ఇది టెస్టుల్లో ప్రపంచకప్.మరుగునపడిపోతున్న టెస్టు క్రికెట్‌కు తిరిగి పూర్వ వైభవం తెచ్చేందుకు ఐసీసీ ప్రయోగాత్మకంగా 2019లో ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్‌నకు శ్రీకారం చుట్టింది. పోటీపడిన జట్లలో పాయింట్ల పట్టికలో నిలిచిన టాప్-2 జట్లతో రెండేళ్లకొసారి ఫైనల్ (చిఅ ఈతినిజీశ్రీ)నిర్వహిస్తోంది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన తొలి టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ (2021)లో కివీస్ విజేతగా నిలిచి మొట్టమొదటి డబ్ల్యూటీసీ గదను దక్కించుకుంది. ఈ సారి తొమ్మిది జట్లు పోటీపడగా.. ఆస్ట్రేలియా, భారత్ ఫైనల్‌కు చేరుకున్నాయి. మరి రెండో డబ్ల్యూటీసీ ఫైనల్ ఎక్కడ జరగనుంది, జట్ల వివరాలు, విజేతకు ఎంత మొత్తం ప్రైజ్‌మనీ దక్కుతుంది.. తదితర వివరాలను తెలుసుకుందాం.జూన్ 07-11 మధ్య లండన్‌లోని ఓవల్ మైదానంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరగనుంది. జూన్ 12ను రిజర్వ్ డేగా ప్రకటించారు. వర్షం లేదా ఇతరత్రా కారణాల వల్ల ఈ ఐదు రోజుల్లో ఎప్పుడైనా ఆట నిర్వహణ సాధ్యంకాకపోతే రిజర్వ్ డే రోజు మ్యాచ్‌ను కొనసాగిస్తారు.భారత్‌లోని క్రికెట్ అభిమానులు ఈ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షప్రసారం ద్వారా వీక్షించొచ్చు. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ యాప్‌లోనూ లైవ్‌స్ట్రీమింగ్ ఉంటుంది. ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో విజేతగా నిలిచి గదను దక్కించుకున్న జట్టుకు రూ.13 కోట్లు (1.6 మిలియన్ డాలర్లు) ప్రైజ్‌మనీ దక్కుతుంది. రన్నరప్‌గా నిలిచిన టీమ్‌కు రూ.6.5 కోట్లు (8 లక్షల డాలర్లు) ఇస్తారు.భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, ఛెతేశ్వర్ పుజారా, రవిచంద్రన్ అశ్విన్, కేఎస్ భరత్, రవీంద్ర జడేజా, ఇషాన్ కిషన్, అక్షర్ పటేల్, అజింక్య రహానె, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్, శార్దూల్ ఠాకూర్, జయదేవ్ ఉనద్కత్, ఉమేశ్ యాదవ్.స్టాండ్‌బై ఆటగాళ్లు: యశస్వి జైస్వాల్, ముఖేశ్ కుమార్, సూర్యకుమార్ యాదవ్.ఆస్ట్రేలియా: పాట్ కమిన్స్ (కెప్టెన్), స్టీవ్ స్మిత్ (వైస్ కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కెరీ (వికెట్ కీపర్), కామెరూన్ గ్రీన్, మార్కస్ హారిస్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లైయన్, టాడ్ మర్ఫీ, మైఖేల్ నేసర్, మిచెల్ స్టార్క్, డేవిడ్ వార్నర్.

# ఐపీఎల్‌తో ఆత్మవిశ్వాసం వచ్చినా.. ఇది విభిన్నం: శుభ్‌మన్ గిల్




ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమ్‌ఇండియా యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కీలక పాత్ర పోషిస్తాడని అభిమానులు ఎదురు చూస్తున్నారు.బుధవారం నుంచి ప్రారంభమయ్యే డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఆసీస్‌తో భారత్ తలపడనుంది. గత రెండు నెలల నుంచి ఐపీఎల్‌లో ఆడిన ఆటగాళ్లు టెస్టు మజాను అందించడానికి సిద్ధమవుతున్నారు. ఐపీఎల్ ఆరెంజ్ క్యాప్ హోల్డర్ శుభ్‌మన్ గిల్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో డబ్ల్యూటీసీ ఫైనల్ గురించి గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. టీ20 ఫార్మాట్‌తో పోలిస్తే టెస్టులు విభిన్నంగా ఉంటాయని.. ఐపీఎల్‌లో అత్యుత్తమంగా ఆడటంతో వచ్చిన ఆత్మవిశ్వాసం తప్పకుండా అక్కరకొస్తుందని పేర్కొన్నాడు.”ఇప్పుడు ఈ టెస్టు గురించి ప్రాక్టీస్ చేస్తుంటే సరదాగా అనిపిస్తుంది. గత వారం రోజుల కిందట వరకు మేం డిఫరెంట్ గేమ్‌ను ఆడాం. ఇప్పుడు మాత్రం టెస్టు ఆడబోతున్నాం. దీంతో మా ముందు ఓ కఠిన సవాల్ నిలిచింది. టెస్టు క్రికెట్‌కు ఎంత త్వరగా కుదురుకోగలమనేదే కీలకం. కివీస్‌తో జరిగిన తొలి డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్‌లోనూ నేను భాగమయ్యా. గత ఓటమి నుంచి తప్పకుండా పాఠాలు నేర్చుకుంటాం. ప్రత్యేకించి బ్యాటింగ్‌కు సంబంధించి ఎన్నో అంశాల్లో మెరుగ్గా ఉన్నాం” అని గిల్ తెలిపాడు.”గత పొరపాట్లను అధిగమించి ఈసారి రాణిస్తామనే నమ్మకం ఉంది. ఇప్పటికే మా సన్నద్ధత అద్భుతంగా సాగుతోంది. చాలా మంది క్రికెటర్లు నాణ్యమైన క్రికెట్ ఆడినవారే. ఇంగ్లాండ్‌లోనూ ఆడిన అనుభవం వారికి ఉంది. ప్రతి ఒక్కరి బలాలు తెలుసు. ఆసీస్‌తో ఎన్నో మ్యాచ్‌లు ఆడాం. కాబట్టి వారి బలహీనతలపై మాకు అంచనాలు ఉన్నాయి” అని సీనియర్ బ్యాటర్ ఛెతేశ్వర్ పుజారా వ్యాఖ్యానించాడు. పుజారా గత రెండు నెలల నుంచి ఇంగ్లాండ్‌లోనే కౌంటీ క్రికెట్ ఆడాడు.

# ఇదే మంచి తరుణం!



రోహిత్ శర్మను టీమ్‌ఇండియా కెప్టెన్‌గా చూడాలన్నది ఎప్పట్నుంచో అభిమానుల కల! ఐపీఎల్‌లో మేటి సారథిగా రుజువు చేసుకున్నప్పటికీ..అతడి చేతికి భారత జట్టు పగ్గాలు రావడానికి కాస్త ఎక్కువ సమయమే పట్టింది. కానీ టీమ్‌ఇండియా కెప్టెన్ అయ్యాక రోహిత్ ఘనంగా ఏం సాధించాడు అంటే.. జవాబు లేదు! బ్యాటింగ్‌లోనూ హిట్‌మ్యాన్ ఫామ్ ఆశించిన స్థాయిలో లేదు. ఇప్పుడు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ రూపంలో బ్యాటర్‌గా తనేంటో చాటి చెప్పడానికి.. కెప్టెన్‌గా జట్టుకు ఓ అపురూప విజయం అందించడానికి రోహిత్ ముందు మంచి అవకాశం ఉంది.పపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్లో ఆస్ట్రేలియాను ఎదుర్కోవడం భారత్‌కు అంత తేలిక కాదనే అంటున్నారు మాజీలు, విశ్లేషకులు. భీకరమైన పేస్ దళం, పైగా వారికి అనుకూలించే పరిస్థితులు.. ఇవే ఆస్ట్రేలియాను ఫేవరెట్‌గా నిలుపుతున్నాయి. కాబట్టి రోహిత్‌కు ఈ మ్యాచ్ కఠిన పరీక్షగానే భావిస్తున్నారు. కానీ కఠిన ప్రత్యర్థిని, ప్రతికూల పరిస్థితుల్లో ఎదుర్కొని పైచేయి సాధిస్తే.. ఆ విజయానికి వచ్చే విలువే వేరు. ఆ కోణంలో చూస్తే రోహిత్‌కు ఇది మంచి అవకాశమే. తన బ్యాటింగ్ సామర్థ్యాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రశ్నిస్తున్న వారికి ఒకేసారి సమాధానం చెప్పడానికి డబ్ల్యూటీసీ ఫైనల్ సరైన వేదిక.రోహిత్ పూర్తి స్థాయిలో టీమ్‌ఇండియా పగ్గాలు అందుకుని ఏడాది దాటింది. కానీ మూడు ఫార్మాట్లలో జట్టును నడిపించింది తక్కువ. టీ20ల్లో మాత్రమే పెద్ద టోర్నీల్లో జట్టుకు నాయకత్వం వహించాడు. అతడి సారథ్యంలో ఆసియా కప్, టీ20 ప్రపంచకప్‌ల్లో టీమ్‌ఇండియా విఫలమైంది. టెస్టుల్లో, వన్డేల్లో కెప్టెన్‌గా అతడి ప్రదర్శన బాగుంది. రోహిత్ పూర్తి స్థాయిలో పగ్గాలందుకున్నాక ఆరు వన్డే సిరీస్‌ల్లో భారత్ నాలుగు నెగ్గింది. రెండు ఓడింది. అయిదు టెస్టుల్లో (అన్నీ సొంతగడ్డపైనే) మూడు గెలిచిన రోహిత్.. ఒకటి ఓడాడు. ఒక మ్యాచ్ డ్రా అయింది. టెస్టుల్లో అతడికి డబ్ల్యూటీసీ ఫైనల్ రూపంలో పెద్ద సవాల్ ఇప్పుడే ఎదురవుతోంది. అయితే ఈ మ్యాచ్ ముంగిట రోహిత్ ఫామ్ ఆశాజనకంగా లేదు. ఐపీఎల్‌లో పేలవ ప్రదర్శన చేశాడు. అంతకుముందు అంతర్జాతీయ క్రికెట్లో కూడా రోహిత్ ఫామ్ సాధారణమే. కానీ ఇంగ్లాండ్‌లో హిట్‌మ్యాన్‌కు మంచి రికార్డే (5 టెస్టుల్లో 402 పరుగులు) ఉంది. ఫైనల్ జరగబోతున్న ఓవల్‌లో ఇంగ్లాండ్‌పై అతను సెంచరీ చేయడం విశేషం. ఇంగ్లాండ్ పిచ్‌లపై రోహిత్‌కు మంచి అవగాహనే ఉంది కాబట్టి పెద్దగా అనుభవం లేని శుభ్‌మన్ గిల్‌తో కలిసి జట్టుకు మంచి ఆరంభాలనివ్వాల్సిన బాధ్యత తనపై ఉంది. ఇక కెప్టెన్‌గా మంచి వ్యూహ చతురత ఉన్నవాడిగా తనకున్న పేరును అతను ఈ మ్యాచ్‌లో నిలబెట్టుకోవాల్సి ఉంది. ప్రత్యర్థి ఎంత బలంగా ఉన్నా, పరిస్థితులు ప్రతికూలమైనా.. ఆత్మవిశ్వాసంతో ఆడితే పైచేయి సాధించడం కష్టమేమీ కాదని టీమ్‌ఇండియా గత కొన్నేళ్లలో అనేక మ్యాచ్‌ల్లో రుజువు చేసింది. ఈ దిశగా జట్టులో స్థైర్యం నింపడం రోహిత్ ముందున్న ప్రధాన కర్తవ్యం. అలాగే మేలిమి కూర్పుతో సరైన జట్టును బరిలోకి దించడం.. పేసర్లను సమర్థంగా ఉపయోగించుకోవడం.. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు రూపొందించడంలో రోహిత్ తన ముద్రను చూపించాల్సి ఉంది. పరిమిత ఓవర్ల క్రికెట్లో ప్రపంచ మేటి బ్యాటర్లలో ఒకడిగా పేరున్న రోహిత్‌కు.. టెస్టుల్లో చెప్పుకోదగ్గ మైలురాళ్లు లేవు. కెరీర్ చరమాంకంలో ఉన్న రోహిత్.. టెస్టుల్లో ఇంకెంతో కాలం కొనసాగకపోవచ్చు. కాబట్టి ఈ మ్యాచ్‌లో ఉత్తమ బ్యాటింగ్ ప్రదర్శన, నాయకత్వ లక్షణాలతో జట్టును గెలిపిస్తే టెస్టు కెరీర్‌కు ఘనమైన ముగింపు దక్కినట్లే!డబ్ల్యూటీసీ ఫైనల్లో పేరుకు రోహిత్ ఒక్కడే కెప్టెన్ కానీ.. మంచి రికార్డున్న మరో ఇద్దరు కెప్టెన్ల అండ కూడా జట్టుకు ఉంది. భారత క్రికెట్ చరిత్రలోనే కెప్టెన్‌గా టెస్టుల్లో అత్యధిక విజయాలందుకోవడమే కాక.. విదేశాల్లో మెరుగైన రికార్డున్న విరాట్ కోహ్లికి తోడు.. ఆస్ట్రేలియాలో తాత్కాలిక సారథిగా చారిత్రక విజయాన్నందించిన రహానె ఇప్పుడు జట్టులో సభ్యులు. కెప్టెన్సీ వదులుకున్న కొత్తలో కోహ్లిలో ఉత్సాహం తగ్గి, తన ఆట మీదా ప్రభావం పడింది. కానీ గత కొన్ని నెలల్లో విరాట్ ఆటతో పాటు తన తీరూ మారింది. రోహిత్ నాయకత్వంలో ఆదే విషయంలో అతను బాగానే సర్దుకున్నట్లు కనిపిస్తున్నాడు. ఇక భేషజాలు పక్కన పెట్టి డబ్ల్యూటీసీ ఫైనల్లో జట్టును గెలిపించడానికి బ్యాటర్‌గా చేయాల్సిందంతా చేస్తూనే రోహిత్‌కు వ్యూహాల్లో విరాట్ సహకరించాల్సిన అవసరముంది. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో ఆస్ట్రేలియాపై భారత జట్టుకు చిరస్మరణీయ సిరీస్ విజయాన్నందించిన రహానె సైతం ఇప్పుడు నాయకత్వ బృందంలో తన వంతు పాత్ర పోషించాల్సిన అవసరముంది. బ్యాటింగ్ పరంగా మిడిలార్డర్లో అతను కీలకం. రోహిత్ కూడా వీళ్లిద్దరితో సమన్వయం చేసుకుని జట్టును సమష్టిగా నడిపిస్తే కంగారూలను కొట్టడం కష్టమేమీ కాదు.

# అజింక్య రహానే.. ఆ బాధ్యత నీదే: రాహుల్ ద్రవిడ్

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ (చిఅ ఈతినిజీశ్రీ 2023) సంగ్రామం సిద్ధమవుతోంది. ఆస్ట్రేలియా, భారత ఆటగాళ్ల సన్నద్ధ కొనసాగుతోంది.బుధవారం నుంచి డబ్ల్యూటీసీ ఫైనల్ ప్రారంభం కానుంది. సీనియర్ ఆటగాడు అజింక్య రహానే మళ్లీ జట్టులోకి వచ్చాడు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ పలు కీలక సూచనలు చేశాడు. డబ్ల్యూటీసీ ఫైనల్ నేపథ్యంలో ద్రవిడ్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించాడు. మ్యాచ్ సన్నద్ధత సహా ఇతర అంశాలపై మాట్లాడాడు.”డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం బాగా సన్నద్ధమయ్యాం. ఈసారి ఎలాగైనా గెలిచి టైటిల్‌ను సొంతం చేసుకుంటాం. కొంతమంది గాయాలబారిన పడినప్పటికీ మా జట్టులో అనుభవం కలిగిన ఆటగాళ్ల ఉండటం సానుకూలాంశం. చాలా రోజుల




తర్వాత జట్టులోకి వచ్చిన రహానే కీలక పాత్ర పోషిస్తాడని భావిస్తున్నా. రహానే నాణ్యమైన క్రికెటర్. అతడి అనుభవం సహచరులకు అందించాలి. ఓవర్సీస్ పరిస్థితుల్లోనూ రహానే అద్భుతంగా ఆడాడు. ఇంగ్లాండ్ పిచ్‌లపై కూడా మంచి ప్రదర్శనే ఇచ్చాడు. చాలా మంచి ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఫీల్డర్‌గానూ అదరగొడతాడు. స్లిప్స్‌లో మంచి క్యాచ్‌లను అందుకోగలడు. ఈ సందర్భంగా రహానేకు ఒక్క సూచన చేస్తున్నా.. అతడి వ్యక్తిగత ప్రదర్శనను సహచరులకూ అందించాలనేది నా విజ్ఞప్తి.కేవలం ఇదొక్క మ్యాచ్‌కు మాత్రమే కాకుండా భవిష్యత్తులోనూ ఇదే దూకుడుగా ఉండాలి. మరిన్ని టెస్టులు ఆడగల సామర్థ్యం రహానే సొంతం. గాయం నుంచి కోలుకుని వచ్చాక ఆటగాళ్లు ఎలా ఆడతారనేది ఎవరికీ తెలియదు. అలాగే, జట్టు నుంచి వైదొలిగి పునఃప్రవేశం తర్వాత పుంజుకొని ఆడగలరు. మంచి ప్రదర్శన చేస్తే చాలా మ్యాచ్‌లు ఆడే అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి” అని ద్రవిడ్ తెలిపాడు.


# అతడి ప్రశంసలకు గిల్ పూర్తి అర్హుడు: పాక్ మాజీ కెప్టెన్

సచిన్ తెండూల్కర్‌తో శుభ్‌మన్ గిల్‌ను పోలుస్తూ మాజీ క్రికెటర్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.పాక్ మాజీ పేసర్ వసీమ్ అక్రమ్ కూడా గిల్‌ను అభినందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీ20ల్లో గిల్ వంటి ఆటగాడికి బౌలింగ్ వేస్తే.. వన్డే ఫార్మాట్‌లో సచిన్‌కు బౌలింగ్ చేసినట్లు ఉంటుందని పేర్కొన్నాడు. సచిన్ - గిల్‌పై వసీమ్ అక్రమ్ చేసిన కామెంట్లపై పాక్ మాజీ కెప్టెన్ సల్మాన్ భట్ స్పందించాడు. గతేడాది నుంచి గిల్ అద్భుతమైన ఆటతీరుతో అందరి అభిమానాన్ని సంపాదించుకున్నాడని తెలిపాడు.”గిల్‌కు బౌలింగ్ చేస్తే సచిన్‌కు వేసినట్లు భావిస్తానని వసీమ్ అక్రమ్ చెప్పాడు. ప్రతి ఒక్కరికీ తమ అభినందనలను తెలిపే విధానం కాస్త విభిన్నంగా ఉంటుంది. గతంలోనూ దిగ్గజ క్రికెటర్లతో యువ ఆటగాళ్లను పోలుస్తూ ప్రశంసించారు. ఇప్పుడు వసీమ్ అక్రమ్ చేసిన కామెంట్లకు గిల్ పూర్తిగా అర్హుడు. గర్వంగా ఫీల్ అవ్వాల్సిన క్షణాలు. ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్లలో వసీమ్ ఒకడు. గిల్ బ్యాటింగ్ ప్రదర్శన అద్భుతంగా ఉంది. ప్రస్తుత క్రికెటర్లలో నాణ్యమైన ఆటగాడు గిల్ అని అనడంలో సందేహం లేదు” అని సల్మాన్ భట్ వ్యాఖ్యానించాడు.ఐపీఎల్ 2023 సీజన్‌లో టాప్ స్కోరర్‌గా ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్న శుభ్‌మన్ గిల్.. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ కోసం ఇంగ్లాండ్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. బుధవారం నుంచే డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఆస్ట్రేలియా - భారత్ జట్ల మధ్య ఓవల్ మైదానం వేదికగా జరగనుంది.




# 'ఎరుపు బంతి'.. ప్రాభవం కోల్పోతున్న దశ నుంచి శిఖరస్థాయికి

క్రికెట్ అంటే ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తున్న పేరు టి20 క్రికెట్. అయితే ఇదే టి20 క్రికెట్, వన్డే క్రికెట్‌కు మూలం సంప్రదాయ ఫార్మాట్ అయిన టెస్టు క్రికెట్ అని మరిచిపోవద్దు.మనకు తెలిసి క్రికెట్ ప్రారంభమైంది దాదాపు మూడు వందల ఏళ్ల కిందటి పైమాటే. తొలుత బ్రిటీష్ వాళ్లు క్రికెట్ ఎక్కువగా ఆడేవారు. 17,18వ దశకంలో ఇంగ్లండ్‌లో క్రికెట్‌కు విపరీతమైన క్రేజ్ ఉండేది.కాలక్రమంలో ఇంగ్లండ్ దేశం క్రికెట్‌కు పుట్టినిల్లుగా తయారైంది. ఆ తర్వాత ఆస్ట్రేలియా క్రికెట్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుంది. 18వ దశకం చివరి నుంచి 19వ దశకం ఆరంభం వరకు ఎక్కువ మ్యాచ్‌లు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్యే జరిగేవి. అయితే మన దేశం బ్రిటీష్ వారి చేతుల్లో ఉండడంతో ఇక్కడ కూడా క్రికెట్‌పై ఆసక్తి బాగా ఉండేది. మన దేశం తరపున బ్రిటీష్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన వారు ఉన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత క్రికెట్‌పై ప్రజల్లో ఆసక్తి పెరగడం మొదలైంది. ఇక క్రికెట్ ప్రారంభమైనప్పటి నుంచి టెస్టు క్రికెట్ ఫార్మాట్‌లోనే చాలాకాలం పాటు ఆట జరిగింది. 1975లో తొలి ప్రపంచకప్ జరిగే వరకు కూడా టెస్టు క్రికెట్ మాత్రమే ఎక్కువగా జరిగేది. మన జాతీయ క్రీడ హాకీ అయినప్పటికి 1980 తర్వాత హాకీ ప్రభావం కోల్పోవడం ప్రారంభమైంది. అదే సమయంలో క్రికెట్ మాత్రం వైభవం పెరుగుతూ వచ్చింది. 1983లో ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి కపిల్ డెవిల్స్ ప్రపంచకప్ విజేతగా నిలవడంతో క్రికెట్‌పై క్రేజ్ ఆకాశమంత ఎత్తుకు వెళ్లిపోయింది.అక్కడి నుంచి టీమిండియా వెనుదిరిగి చూసుకోలేదు. జాతీయ క్రీడ హాకీ నుంచి క్రికెట్ అనేలా మన ప్రాభవం అంతకంతకూ పెరుగుతూ వచ్చింది.1990వ దశకంలో క్రికెట్‌లో పెను మార్పులు వచ్చాయి. వన్డే మ్యాచ్‌లకు కలర్ జెర్సీలు వాడడం.. ఎర్రబంతుల స్థానంలో తెల్లబంతులు ఉపయోగించడం మొదలైంది. క్రమంగా వన్డే క్రికెట్‌కు ఆదరణ పెరుగుతూ వచ్చింది. వన్డే క్రికెట్‌కు ఆదరణ వచ్చినా టెస్టులకు మాత్రం క్రేజ్ తగ్గలేదు. అయితే టి20 క్రికెట్ వచ్చాకా మాత్రం టెస్టులపై ఆసక్తి సన్నగిల్లింది. వన్డేలు ఒక్కరోజులో ముగిసిపోతే.. టి20లు మాత్రం మూడున్నర గంటల్లోనే ముగిసి అభిమానులను అలరిస్తున్నాయి.ఇప్పటి ఆటగాళ్లలో ఐదు రోజులు జరిగే టెస్టు క్రికెట్ కన్నా మూడు గంటల్లో ముగిసిపోయే టి 20 క్రికెట్ అంటేనే ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. దీనివల్ల టెస్టు క్రికెట్ ప్రమాదంలో పడిందేమో అన్న సంకేతాలు వినిపించాయి. కానీ మనం ఒకటి అనుకుంటే ఐసీసీ మరోలా ఆలోచించింది. ప్రాభవం కోల్పోతున్న టెస్టు క్రికెట్‌కు డబ్ల్యూటీసీ ఫైనల్ పేరుతో కొత్త హంగులు తీసుకొచ్చింది.టెస్టు క్రికెట్ ఐదు రోజుల పాటు జరిగినప్పటికి అందులో ఉండే మజా వేరుగా ఉంటుంది. బ్యాటర్ల నుంచి కళాత్మక షాట్లు.. బౌలర్లు తీసే వికెట్లలో నైపుణ్యం కనిపిస్తుంటుంది. టి20ల్లో ఎంత వేగంగా ఆడినా.. బ్యాటింగ్‌లో నైపుణ్యం బయటపడేది టెస్టు క్రికెట్ ద్వారానే. ఇక స్పిన్నర్లు, పేసర్లు పోటీ పడి వికెట్లు తీస్తుంటే చూడముచ్చటగా ఉండేది. అయితే ఇప్పుడు టెస్టు మ్యాచ్‌లు కూడా దాదాపు మూడురోజుల్లోనే ముగిసిపోతున్నాయి. ఇది కొంత ఆందోళన కలిగించే అంశం.




# సినిమాలకు గుడ్ బై చెప్పిన యువ హీరో




తమిళ హీరో ఉదయ్ నిధి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తనయుడు ఉదయ్ నిధి హీరోగా పలు సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. తమిళనాడులో జరిగిన గత ఎన్నికల్లో పోటీచేసి ఎమ్మెల్యే గా కూడా గెలుపొందారు. ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా పలు సినిమాల్లో నటించారు. అయితే ఇటీవల ఉదయనిధి స్టాలిన్ యూత్ వెల్ఫేర్ క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే.మంత్రి అయిన తర్వాత మాత్రం సినిమాలేమి ఒప్పుకోలేదు ఈ హీరో ఉదయనిధి స్టాలిన్ ఇటీవల నటించిన మామన్నన్ సినిమా త్వరలో రిలీజ్ కానుంది. ఈ సినిమాలో ఉదయ్ కు జోడిగా కీర్తి సురేష్ నటించింది. తాజాగా చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్ ని నిర్వహించారు. ఈ ఆడియో లాంచ్ ఈవెంట్ కి కమల్ హాసన్ ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సినిమాలో ఫహద్ ఫాజిల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు.అయితే ఈ ఆడియో లాంచ్ కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ సంచలన నిర్ణయం ప్రకటించారు. ఇకపై సినిమాలు చేయనని తెలిపారు. మామన్నన్ లాంటి మంచి సినిమా తన చివరి సినిమా కావడం సంతోషంగా ఉందన్నారు. కమల్ హాసన్ నిర్మాణంలో తాను ఓ సినిమా చేయాలి. కానీ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక సినిమాల్లో నటించడం సరికాదని తన అభిప్రాయమన్నారు.అందుకే సినిమాలు ఆపేస్తున్నాను అని వివరించారు. ఒకవేళ మామన్నన్ దర్శకుడు మారి సెల్వరాజ్ కనుక మంచి కథతో మళ్ళీ వస్తే మూడేళ్ళ తర్వాత నటించడానికి ఆలోచిస్తాను అని తెలిపారు. దీంతో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ఈ వ్యాఖ్యలపై ఆయన అభిమానులు నిరాశలో ఉన్నారు. తమ హీరోను మళ్ళీ తెరపై చూడలేమని ఆవేదన చెందుతున్నారు.

## కెతికకు ఛాన్స్ లు రావట్లేదా.. అమ్మడి ప్లాన్ ఏంటో..?

రొమాంటిక్ బ్యూటీ కెతిక శర్మకు టాలీవుడ్ లో ఆఫర్లు కరువయ్యాయి. పూరీ తనయుడు ఆకాష్ పూరీతో రొమాంటిక్ సినిమాతో రచ్చ చేసిన అమ్మడు ఆ సినిమాతో యూత్ ఆడియన్స్ మనసులు దోచింది. మొదటి సినిమాలోనే తన గ్లామర్ తో సూపర్ అనిపించుకున్న కెతిక ఆ తర్వాత ఛాన్స్ లు అందుకోవడంలో వెనకబడింది. నాగ శౌర్యతో లక్ష్య వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా సినిమా చేసినా రెండు సినిమాలు ఆశించిన ఫలితాన్ని అందించకపోవడంతో డీలా పడింది. ప్రస్తుతం అమ్మడు బ్రో సినిమాలో ఛాన్స్ అందుకుంది.కెతిక శర్మ కి సినిమా ఛాన్స్ లు రావట్లేదా లేక అమ్మడే కావాలని సినిమాలు హోల్డ్ చేస్తుందా అన్నది తెలియాల్సి ఉంది. అయితే ఈమధ్య అమ్మడి దగ్గరకు ఒకటి రెండు సినిమాల ఆఫర్లు వచ్చినా తన పాత్రలు కేవలం గ్లామర్ ప్రాధాన్యతకే అన్నట్టు అనిపించడం వల్ల వద్దనుకుంది. సినిమాలు ఫ్లాపైనా కెతిక శర్మ అందాలకు ఆడియన్స్ క్లీన్ బౌల్డ్ అయ్యారు. ఆమెను మరిన్ని సినిమాలు చేస్తే చూడాలని అనుకుంటున్నారు. కానీ అలాంటి సైన అవకాశాలు మాత్రం రావట్లేదు. అయితే కెరీర్ స్టార్టింగ్ లో కథల ఎంపిక విషయంలో తెలివి ప్రదర్శించాల్సి ఉంటుంది. అక్కడే కెతిక పొరపాట్లు చేస్తుందని తెలుస్తుంది.కొన్నిసార్లు కొన్ని కాంబినేషన్ సినిమాల్లో పాత్ర అంత గొప్పగా లేకపోయినా సరే హీరోయిన్స్ మైలేజ్ పెంచేందుకు సహకరిస్తుంది. అలాంటి ఛాన్స్ లు వచ్చినప్పుడు హీరోయిన్స్ తప్పకుండా ఓకే చేయాలి అలా కాకుండా తమ పాత్రలకు ఇంపార్టెన్స్ ఉంటేనే సినిమాలు ఓకే చేస్తా అంటే మాత్రం ఖాళీగా ఉండాల్సి వస్తుంది. కెతిక విషయంలో కొంత అన్ లక్కీ కూడా తోడైంది. అందుకే అమ్మడు వరుస సినిమాలు చేయలేకపోతుంది.యువ హీరోలకు బెస్ట్ ఆప్షన్ అయిన కెతిక శర్మ అందరు హీరోలతో ఒక రౌండ్ గా సినిమాలు చేసే ఛాన్స్ ఉంది.


# ఆదిపురుష్.. అలనాటి లక్ష్మణులవారు ఏమన్నారంటే?






యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ఓం రౌత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఆదిపురుష్ మూవీ జూన్ 16న రిలీజ్ కి రెడీ అవుతోంది. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. దేశ వ్యాప్తంగా రామాయణం ఇష్టపడే ప్రతి ఒక్కరు ఆదిపురుష్ మూవీ సిల్వర్ స్క్రీన్ పై చూడటానికి ఇష్టపడుతున్నారు. త్రీడీలో ఈ సినిమాని విజువల్ ఫీస్ట్ గా తెరపై ఓం రౌత్ ఆవిష్కరించబోతున్నారు.ఇదిలా ఉంటే తిరుపతిలో ఈ మూవీ ప్రీరిలీజ్ ఫంక్షన్ కి పెట్ట ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈవెంట్ జరిగే ప్రాంతం మొత్తం రామనామంతో ప్రతిధ్వనించే విధంగా సౌండ్ సెట్టింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమాపై బాలీవుడ్ లో రామానంద్ సాగర్ రామాయణం సీరియల్ లో లక్ష్మణుడి పాత్రలో నటించిన సునీల్ లహ్రీ ఇంటరెస్టింగ్ కామెంట్స్ చేశారు.ఆదిపురుష్ సినిమా చూడటం కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అలాగే ఆదిపురుష్ సినిమాలో సన్నీ సింగ్ లక్ష్మణుడి పాత్రలో కనిపిస్తున్నాడు. ట్రైలర్ లో అతని రోల్ ని పెద్దగా ఎలివేట్ చేయలేదు. మరి సినిమాలో ఏ స్థాయిలో లక్ష్మణుడి పాత్రకి ప్రాధాన్యత ఉందనేది చూడాలని సునీల్ లహ్రీ చెప్పుకొచ్చారు.సన్నీ సింగ్ అయితే మంచి నటుడు. అతను కచ్చితంగా ఆదిపురుష్ చిత్రంలో లక్ష్మణుడి పాత్రకి న్యాయం చేస్తాడని నమ్ముతున్నాను. ఇక దర్శకుడు కథని ఎలా చూపించబోతున్నారు అనేదాని బట్టి నటుల పెర్ఫార్మెన్స్ ఉంటుందని సునీల్ తెలిపారు. ఇక ఆదిపురుష్ లో సీత పాత్రలో కృతి సనన్ నటిస్తోంది. ఆమెకింది మొదటి పౌరాణికం. అలాగే సైఫ్ ఆలీఖాన్ లంకేష్ రావణ్ పాత్రలో కనిపిస్తున్నారు.ఏది ఏమైనా ఆదిపురుష్ సినిమాపై మాత్రం భారీ ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. వాటిని అందుకోవడంలో దర్శకుడు ఏ మాత్రం విఫలం అయిన ఆరంభంలో టీజర్ రిలీజ్ తర్వాత జరిగినట్లే పెద్ద ఎత్తున ట్రోల్ చేస్తారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశం కాబట్టి కచ్చితంగా ఆదిపురుష్ ని ప్రేక్షకుల దృక్కోణం నుంచే తెరకెక్కించి ఉండాలి.

# టాలీవుడ్ సూపర్ స్టార్లు అంతా మాస్ ఇమేజ్ కి మొగుళ్లే!




టాలీవుడ్ లో మాస్ ఇమేజ్ కున్న క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. మాస్ ఇమేజ్ తీసుకొచ్చే గుర్తింపు ఎంతో ప్రత్యేకమైనది. క్లాస్ హీరోలు సైతం మాస్ కోసం పరితపిస్తున్నారు. అక్కినేని తరం ఇప్పటికీ మాస్ ఇమేజ్ కోసం ఎలా పోరాటం చేస్తుందో? చూస్తేనే ఉన్నారు. పేరుకు ఆ స్టార్ ..ఈస్టార్ అని ఉన్నా! మాస్ స్టార్ అనిపించుకోవడం లో ఆ కిక్కే వేరప్పా అనుకునే హీరోలెంతో మంది. ఇటీవలి కాలంలో ఆ మాస్ ఇమేజ్ కోసం హీరోలు మరింత తపిస్తున్నారు. దీంతో హీరోల మధ్య మాస్ ఇమేజ్ పోటీ తీవ్రంగా కనిపిస్తుంది.'గాడ్ ఆఫ్ మాసెస్'...'మాసెస్ ఆఫ్ ది గాడ్'..'మ్యాన్ ఆఫ్ మాసెస్'..'కింగ్ ఆఫ్ మాసెస్' అంటూ అంతా మాస్ మొగుళ్లం అంటున్నారు. మాస్ బిరుదలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. నిన్న మొన్నటివరకూ నటసింహగా ఉన్న బాలకృష్ణ గాడ్ ఆఫ్ మాసెస్ గా మారిపోయారు. 'వీరసింహారెడ్డి' సినిమా నుంచి బాలయ్య గాడ్ ఆఫ్ మాసెస్ గా పిలుపించుకోవడానికి ఇష్టపడుతున్నారు. టైటిల్స్ కార్డులో గాడ్ ఆఫ్ మాసెస్ గా పడుతుంది. ఇక అదే కుటుంబానికి చెందిన యంగ్ టైగర్ ఎన్టీఆర్ మాసెస్ ఆఫ్ ది గాడ్ గా ప్రమోట్ అవుతున్నారు.ఈ విషయమంలో తారక్ అభిమానులతో మహేష్ అభిమానులు తగాదాకి సైతం దిగిన సంగతి తెలిసిందే. 'గుంటూరు కారం' పోస్టర్లు చూసి మహేష్ అభిమానులు ఆ బిరుదు మా హీరోదంటూ టైగర్ ఫ్యాన్స్ తో వార్ కి దిగారు. టైటిల్ సహా మహేష్ లుక్ తోనే ఇక మ్యాన్ ఆఫ్ మాసెస్ అనే బిరుదు కూడా మావాడిదే అంటూ తారక్ అభిమానులు రామ్ చరణ్ అభిమానులతో తగాదాకి దిగిన సంగతి తెలిసిందే.ఇక కింగ్ ఆఫ్ మాసెస్ శివరాజ్ కుమార్..సల్మాన్ ఖాన్ ల బిరుదులు. కానీ ఇప్పుడా బిరుదుల్ని టాలీవుడ్ ఇలా మాస్ ఇమేజ్ కోసం హీరోల మధ్య పోటీతో పాటు..అభిమానుల మధ్య వైరాలు తలెత్తుతున్నాయి. ఈ ఫైటింగ్ లు ఊరకనే జరగలేదు. మాస్ వెనుక చాలా కథే ఉంది. మాస్ ఇమేజ్ ఉన్న స్టార్ హీరో క్రేజ్ చాలా ప్రత్యేకమైనది. ఏ హీరోకైనా మాస్ ఇమేజ్ తీసుకొచ్చే వసూళ్లు కీలకం. ఓపెనింగ్ సహా కంటెంట్ ఎలా ఉన్నా మాస్ ఇమేజ్ తో సినిమా జనాల్లోకి వెళ్లిందంటే యావరేజ్ గా ఆడేస్తుంది.






# రాజమౌళిపై ప్రశంసలు కురిపించిన స్పైడర్ మ్యాన్

దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ఆర్ఆర్ఆర్. ఈ సినిమా తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకు వచ్చింది. వరల్డ్ వైడ్ సినిమా దగ్గర కూడా ఎంత రేంజ్ ఇంపాక్ట్ కలిగించిందో తెలిసిందే. మరి హాలీవుడ్ నుంచి సెన్సేషనల్ చిత్రం అవతార్ దర్శకుడు జేమ్స్ కామెరాన్ స్టీవెన్ స్పెల్ బర్గ్ లాంటి దిగ్గజ దర్శకులని ఆశ్చర్య పరిచి ఆస్కార్ అవార్డు కూడా నెగ్గిన ఈ చిత్రం హాలీవుడ్ లో మరింత మంది ప్రముఖ మన్ననలు కూడా అందుకుంది.ఇక తాజాగా హాలీవుడ్ యంగ్ హీరో స్పైడర్ మ్యాన్ నటుడు టామ్ హోలాండ్ అయితే ఆర్ఆర్ఆర్ చిత్రంపై చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. కాగా ఓ హాలీవుడ్ ఇంటర్వ్యూ లో తాను మాట్లాడుతూ ఇంటర్వ్యూయర్ టామ్ ని రీసెంట్ గా ఇండియన్ సినిమా నుంచి ఎవరైనా యాక్టర్ గాని ఏదైనా సినిమా గాని చూసారా అని అడగ్గా తాను రీసెంట్ గా ఆర్ ఆర్ ఆర్ అనే సినిమా చూశానని చెప్పాడు.ఆ సినిమా తనకు చాలా బాగా నచ్చిందంటూ చెప్పుకొచ్చాడు. దీనితో ఇపుడు ఈ సినిమా అభిమానులు మరింత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. హాలీవుడ్ హీరోస్ లో కూడా ఆర్ఆర్ఆర్ ఇంత రేంజ్ కి వెళ్ళింది అంటే జక్కన్న వర్క్ ఏ లెవెల్ కి వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు. దీనితో ఇపుడు ఈ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ఈ భారీ చిత్రానికి ఎం ఎం కీరవాణి సంగీతం అందించగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా బాక్స్ ఆఫీసు వద్ద దాదాపు 1200 కోట్ల రూపాయలు వసూలు చేసింది.ప్రస్తుతం నటి జెండయాతో టామ్ హాలండ్ డేటింగ్ చేస్తున్నాడు . టామ్ హాలండ్ చివరిసారిగా అన్చార్టెడ్లో కనిపించారు. ప్రస్తుతం ఆపిల్ టీవీ కోసం సిరీస్ ది క్రౌడ్ రూమ్లో కనిపించనున్నారు ఇది జూన్ 9 2023న విడుదల కానుంది.



## జగనన్న లేఅవుట్ నిర్మాణాల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి.






ఎమ్మిగనూరు జూన్ 6 విభారె న్యూస్.స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి అధ్యక్షతన మంగళవారం వార్డు అమెనేటీస్ కార్యదర్శులకు శివన్న నగర్ నందలి జగనన్న లే అవుట్ నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఈ మనోహర్ రెడ్డి, హౌసింగ్ డిఈఈ ప్రసాద్ ఏ ఈలు శరత్ చంద్ర, మదన్ కుమారులు, హౌసింగ్ ఏఈ తిలక్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎమ్మిగనూరు తాలూక ట్రాన్స్ జెండర్ల నూతన అధ్యక్షురాలుగా రూపానాయక్

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 06,ఎమ్మిగనూరు పట్టణంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో గల శ్రీ సాయిబాబా దేవాలయం దగ్గర ఐదు జిల్లాల ట్రాన్స్ జెండర్ల నాయక్ ల ఆదేశాలు మేరకు ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పద్మనాయక్ సమక్షంలో మంగళవారం అందరూ ట్రాన్స్ జెండర్లు పాల్గొని ఎమ్మిగనూరు తాలూక ట్రాన్స్ జెండర్ల నూతన అధ్యక్షురాలుగా రూపానాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అందరూ ట్రాన్స్ జెండర్లు జిల్లా అధ్యక్షురాలు పద్మనాయక్ ను,ఎమ్మిగనూరు తాలూక ట్రాన్స్ జెండర్ల నూతన అధ్యక్షురాలుగా రూపానాయక్ ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీసాయిబాబా దేవాలయం నుండి సోమప్ప సర్కిల్ మీదుగా భారీగా ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షురాలు పద్మనాయక్ ,తాలూక ట్రాన్స్ జెండర్ల నూతన అధ్యక్షురాలు రూపా నాయక్ లు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశాలు మేరకు ఎమ్మిగనూరు లో ఏర్పాటు చేసుకున్న నూతన సంఘానికి కట్టుబడి పనిచేస్తామని,ప్రభుత్వం నుండి ట్రాన్స్ జెండర్లకు రావాల్సిన అన్ని సౌకర్యాలు కొరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఎమ్మిగనూరు తాలూక ట్రాన్స్ జెండర్ల నూతన అధ్యక్షురాలుగా రూపానాయక్ కూడా తాలూక సంఘంలో ని ప్రతి సభ్యురాలికి ఏ చిన్న సమస్య వచ్చిన తక్షణమే స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమాజంలో ఏ ఒక్కరు తమ గురించి చిన్న చూపు చూసిన సహించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో నాగవేణి,ఐష్,ఎం.రాజీ,నందిని, రాణీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.





# ఇళ్ళ నిర్మాణాల్లో భాగంగా మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపట్టండి

### టెలి కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, జూన్ 06:- ఇళ్ళ నిర్మాణాల్లో భాగంగా మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపట్టాలని టెలి కాన్ఫరెన్స్లో మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.మంగళవారం ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్ లతో ఇళ్ళ నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ పనుల అమలు పై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే బిబిఎల్ నుండి బిఎల్ స్థాయికి, బిఎల్ స్థాయి నుండి కంప్లీషన్ స్థాయికి జీరో పురోగతి ఉండకూడదు అని పలుమార్లు చెప్పినప్పటికీ కూడా కొన్ని మండలాలు అదే తీరును పాటిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జూన్ 15వ తేది నాటికి బిబిఎల్ స్థాయిలో ఉన్న ఇళ్ళ నిర్మాణాలు బిఎల్ స్థాయికి తీసుకొని రావాలని అందుకు అనుగుణంగా లక్ష్యాలు ఇచ్చినప్పటికీ కూడా జీరో పురోగతి సాధించడం ఏంటని ఎమ్మిగనూరు, కోడుమూరు, నందవరం, ఆలూరు, ఎమ్మిగనూరు అర్బన్, కల్లూరు, ఆదోని రూరల్, గూడూరు రూరల్, చిప్పగిరి, హాలహర్వి, ఆదోని అర్బన్ హౌసింగ్ ఏఈ, ఎంపిడిఓల మీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని రేపటి నుండి మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాన్ని చేరేలా చూసుకోవాలని లేకపోతే చర్యలు తప్పవన్నారు. బిబిఎల్ నుండి బిఎల్ స్థాయికి పురోగతి సాధించే వివరాలను గ్రామల వారిగా ఇంటి నిర్మాణం మొదలు పెట్టాని లబ్ధిదారులు ఏ గ్రామంలో ఎంతమంది ఉన్నారు ఏ సమస్యల వల్ల కట్టడం లేదు అనే దాని మీద అని మండలాల తహసిల్దర్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లు సమన్వయం చేసుకొని సమావేశం నిర్వహించుకొని అందుకు సంబంధించిన నివేదికలు ఈరోజు లోపు ఇవ్వాలన్నారు. జూన్ 15 నాటికి బిబిఎల్ నుండి బిఎల్ స్థాయికి తీసుకోని రావాల్సిన బాధ్యత ఎంపిడిఓ,హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ ల మీద ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గత పది రోజుల కింద ఆప్షన్ 3 కి సంబంధించిన కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించి వారికి లక్ష్యాలు ఇచ్చిన కూడా పురోగతి సంతృప్తికరంగా లేదని, వారితో కూడా టెలికాన్ఫరెన్స్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పిడి ని అదేశించారు.ఉపాధి హామీ పనులకు సంబంధించి హార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించి పర్సంటేజ్ ఆఫ్ ఎస్టిమేషన్ జనరేషన్ లో వెనుకబడిన మండలాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.టెలికాన్ఫరెన్స్లో హౌసింగ్ పిడి, డ్వామా పిడి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల శాతాన్ని పెంచే దిశగా చర్యలు తప్పనిసరి

### పనుల పురోగతిని ఆన్లైన్ నందు తప్పక నమోదు చేయండి : జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, జూన్, 06 : ఉపాధి హామి పనుల శాతాన్ని పెంచే దిశగా పూర్తి స్థాయిలో కృషి చేయాలని ఏపిడిలను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డ్వామా, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో 60 శాతం నమోదు చేసిన కల్లూరు, దేవనకొండ, చిప్పగిరి, కర్నూలు, కోడుమూరు మండలాలలో ఆలసత్వం వహించకుండా పురోగతి సాధించాలన్నారు. యావరేజ్ వేజ్ రేట్ కు సంబంధించి అస్పరి మండలం తక్కువ శాతం పురోగతి సాధించారని ఇంకా మెరుగైన వేజ్ రేట్ వచ్చేలా కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చే వారికి సరైన సమయంలో చెల్లింపులు చేయాలన్నారు. ఎన్ఎంఎంఎస్ యాప్ లో హాజరు శాతం కల్లూరు, వెల్దుర్తి, హోలగుంద మండలాలు తక్కువ శాతం నమోదు చేశారని అలా కాకుండా పూర్తి స్థాయిలో హాజరు నమోదు చేయాలని కలెక్టర్ తెలుపగా ఏపిడిలు వివరణ ఇస్తూ పలు గ్రామాల్లో సాంకేతిక సమస్యల వల్ల హాజరు శాతం తక్కువగా నమోదు అవుతుందని తెలుపగా, నెట్ వర్క్ కారణాలు చెప్పకుండా హాజరు శాతం నమోదు చేయాలని ఏపిడిలను కలెక్టర్ ఆదేశించారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పెండింగ్ ఉన్న పనులను పంచాయతీ రాజ్ ఇంజనీర్ల సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. అందులో తక్కువ శాతం పెద్దకడుబూరు, ఓర్వకల్లు మండలాలే ఉన్నాయన్నారు. సదరు పనులకు సంబంధించి ఎటువంటి పురోగతి లేదని పంచాయతీ రాజ్ ఇంజనీర్లను కలెక్టర్ ప్రశ్నించగా వాటిలో 133 పనులు పూర్తి చేశామని తెలుపగా ఆన్లైన్ లో అవి నమోదు కాలేదని మీరు చేసిన పనులు ఆన్లైన్ లో అప్డేట్ చేయడం వల్ల పనులు చేసినట్టుగా ఉన్నతాధికారులకు తెలుస్తుందన్నారు. అదే విధంగా చేసిన పనులను తప్పనిసరిగా ఆన్లైన్ నందు ఇంజనీరింగ్ సిబ్బంది అందరూ నమోదు చేసేలా ఒక సర్క్యులర్ సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశిస్తూ చేసిన పనులను ఈరోజు తప్పనిసరిగా రికన్సిలియేషన్ చేసి పెండింగ్ ఉన్న వారికి సరైన కారణాలు తెలపాలన్నారు. ఆధార్ అథెంటికేషన్ కు సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని మీసేవలో కానీ, పోస్టుఆఫీస్ నందు చేయించాలని ఏపిడిలకు కలెక్టర్ సూచించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కు సంబంధించిన భూములను గుర్తించి అందుకు తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని డ్వామా పిడి ని కలెక్టర్ ఆదేశించారు. మినీ గోకులం పనులను సంబంధించి పెండింగ్ ఉన్న చెల్లింపులు పూర్తిచేయాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి నిర్మాణాలను పూర్తి చేసేలా చూడాలన్నారు.పంచాయతీ రాజ్ కు సంబంధించి దేవనకొండ, ఆలూరు, అస్పరి, చిప్పగిరి, హోలగుంద, పత్తికొండ, తుగ్గలి, హాలహర్వి, కోసిగి, మంత్రాలయం, పెద్దకడుబూరు, కౌతాళం మండలాలలో స్టేజ్ కన్వర్షన్ లో తక్కువ శాతం నమోదు అవుతుందన్నారు. నగదు చెల్లించిన వాటిలోనైన మెరుగ్గా ప్రగతి చూపడంతో పాటు ఎక్స్పెండిచర్ లో కూడా పురోగతి సాధించాలన్నారు.అనంతరం పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ కు వివరణ ఇస్తూ రూఫ్ లెవెల్ లో 35 ఉన్నాయని, వాటిలో 21 వాటికి నగదు మంజూరు అయ్యిందని ఈ నెల 12వ తేదిలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.సమావేశంలో డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, డిపిఓ నాగరాజు నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిఈలు, ఏపిడిలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు




2023 సంవత్సరం 10 వ తరగతి పరీక్ష లలో 550 మార్కులు ఆపైన తెచ్చుకొన్న విద్యార్థులకు మాస్టర్ మైండ్స్ వారిచే హిందూపురం స్థానిక ఏఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు 5 వ తేదీ సాయంత్రం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రతి విద్యార్థికి మెరిట్ సర్టిఫికెట్ మరియు నగదు బహుమతి ఇచ్చి సన్మానించడం అయినది. కోడిగిన హళ్లి గురుకుల పాఠశాల నుండి 29 విద్యార్థులు ఈ ప్రతిభా పురస్కారాలకు ఎంపిక చేయడం జరిగింది అని ప్రిన్సిపాల్ మురళీ ధర బాబు తెలియచేశారు. నిన్నటి రోజు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులందరికీ ప్రిన్సిపాల్ ద్వారా మాస్టర్ మైండ్స్ వారు ఈ పురస్కారాలు అందజేయడం జరిగింది. గురుకుల విద్యార్థులకు ఈ ప్రతిభా పురస్కారాలు లభించినందుకు ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## జగనన్న లే అవుట్ నిర్మాణాల పురోగతి పై సమీక్ష నిర్వహించిన..మునిసిపల్ కమీషనర్ ఎన్ గంగిరెడ్డి



ఎమ్మిగనూరు టౌన్, జూన్ 06,ఎమ్మిగనూరు పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నందు మునిసిపల్ కమీషనర్ ఎన్ గంగిరెడ్డి అధ్యక్షతన మంగళవారం వార్డు అమేనేటిస్ సెక్రెటరీలకు శివన్న నగర్ నందలి జగనన్న లే అవుట్ నిర్మాణాల పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమం లో డి. ఇ. ఇ. మనోహర్ రెడ్డి , హౌసింగ్ డి. ఇ. ఇ. ప్రసాద్ గారు, ఏ. ఈ లు శరత్ చంద్ర, మదన్ కుమార్ లు, హౌసింగ్ ఏ. ఇ (ఎ/ఇ) తిలక్ కుమార్ పాల్గొన్నారు.

## సేవాతత్పరుడు జనసేనాని రాహుల్ సాగర్,నాలుగో రోజు నిరుపేదలకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం



ఎమ్మిగనూరు టౌన్, జూన్ 06,ఎమ్మిగనూరు తాలూకా మెగా ఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి వారంలో ఒకరోజు అల్పాహారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నా మని అందులో భాగంగా మంగళవారం నాలుగవ వారం అయిన ఈరోజు పట్టణంలోని స్థానిక ఆంజనే యస్వామి గుడి, లక్ష్మణ్ టాకీస్ కొట్టాల దగ్గర నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షు లు రాహుల్ సాగర్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అన్నదానాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని ఆకలితో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి తమ వంతు సహాయాన్ని నిరుపేద కు అందించాలని కోరారు. ఎమ్మిగనూరు మెగా ఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతివారం అన్నదాన కార్యక్రమం ఉంటుందని రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యాన్స్ రషీద్ రవి కిరణ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## మామూలు మత్తులో మైనింగ్ అధికారులు నిండు ప్రాణాన్ని బలి కొన్న స్వర్ణముఖి

చిట్టమూరు తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం చిట్టమూరు మండలం ఈరోజు మెట్టులో నిండు ప్రాణం బలిగొన్నది ఇక లోతు తీసినందున జరిగిన సంఘటన మానవ తప్పిదం కాదాసుమారు 25 అడుగుల లోతు తీశారు ఇంత లోతు తీయడానికి ఎవరు పరిమిషన్లు ఇచ్చారు దీనిపై పర్యవేక్షణ కరువాయే దీని అంతటికీ కారణం వాళ్ళు ఇచ్చే మామూళ్లకు ఆశపడినట్లేగా ఇకనైనా ఇలాంటివి జరగకుండా జాగ్రత్త

# రజక వృత్తిదారులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి........



అనంతపురం అర్బన్: జూన్ 6.సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచే రజక వృత్తిదారులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు పాలక ప్రభుత్వాలు సామజిక భద్రతా చట్టాన్ని తీసుకురావాలని సీపీఐ అనుబంధం ఎపి చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో ఎపి కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగమయ్య, గొర్రెలు పెంపకందారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ పోతులయ్య, చేతి

### .రజక వృత్తిని కబలించేస్తున్న కార్పోరేట్ శక్తులు.......
### రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్........
### జులై 21 న రజక వృత్తిదారుల రాష్ట్ర సదస్సు.......
### కరపత్రాలను విడుదల చేసిన చేతి వృత్తిదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు.

వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పెనకచర్ల బాలయ్య తో కలసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ముందుగా జులై 21 న అనంతలో జరగనున్న రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. పనివిభజన జరిగిననాటినుండి తమ వృత్తి నైపుణ్యంతో సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న రజకులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారని అసహనం వ్యక్తంచేశారు. రజక వృత్తిదారులకు ప్రభుత్వాలు , గ్రామీణ ప్రాంతాల ప్రజలు సహకరించక పోవడంతో తమ వృత్తిని వదలి ఇతర పనుల వైపు మొగ్గు చూపాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. రజకులు పనిచేసే చోట వారికి భద్రత కరువైందని ఏకరువు పెట్టారు. రజకులకు దోభిఘాట్ లను ప్రభుత్వమే ఏర్పాటు చేసి నీటి సౌకర్యంతోపాటు విద్యుత్ తదితర మౌళిక సదుపాయాలు ఉచితంగా కల్పించాలన్నారు. దోభిఘాట్ లను నిర్మించి, విద్యుత్ సౌకర్యం కల్పించక పోవడం, సరైన రీతిలో రజకులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోక పోవడంతో సొంత వూళ్లు వదలి వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని విచారం వ్యక్తంచేశారు. నగరాలు పట్టణాల్లో బహుళ అంతస్తుల భవనాలవద్ద వాచ్ మెన్లు గా చాలీ చాలని సంపాదనతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు.రజకుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారికి అందాల్సిన పథకాలు అందడం లేదని ఏకరువు పెట్టారు.రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సులో జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్ లో జరుగబోయే రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సుకు 26 జిల్లాల నుండి రజకులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని వృత్తి దారులందరూ జయప్రదం చేయాలని తెలిపారు.రజకులకు అన్యాయం జరిగితే బండకేసి బాదుతాం.........రజకులకు అన్యాయం చేసే ఏ ప్రభుత్వాన్నైనా మురికిని వదిలించినట్లుగా రాబోవు ఎన్నికల్లో బండకేసి బాదుతామని ఎపి చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగమయ్య మండిపడ్డారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190